# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం


# వార్త

శుక్రవారం 07, నవంబర్ 2025 16 పేజీలు





## రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి

రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం

అన్ని ఏరియాల జీఎం లతో సమీక్షించిన సీఎండీ

16వ పేజీలో...



# మరీ ఇంత.. బరితెగింపా

## మట్టి మాఫియా ముందు ఓడిన యంత్రాంగం

అడ్డుకోవడం అధికారులవల్ల కాలేదు

యథేచ్ఛగా అక్రమ మైనింగ్

ఏజన్సీ చట్టాలకూ నిప్పెట్టేశారు

రాజకీయం ముందు తలవంచిన పాలనాంగాలు

ఇలాఐతే సమాజంలో క్రమశిక్షణ నిలబడుతుందా

ప్రతీ పౌరుడూ నిబంధనల్ని వెక్కిరిస్తే పరిస్థితి ఏమిటి

ప్రభుత్వం ఈ దురాగతాలను అడ్డుకోవడం కష్టమేనా

**అశ్వారావుపేట, ప్రభాతవార్త :** పేటలో మట్టి మాఫియా ఎలా పేట్రేగిపోయిందో., పట్టణం నడి బొడ్డున లక్షల టన్నుల రెడ్‌సాయల్ ఎర్త్‌ఫిల్లింగ్ ఎంత నిర్భీతిగా జరిగిందో ప్రభాతవార్త కళ్ళకు కట్టినట్లు చెప్పిన విషయం తెలిసిందే. నేరుగా భద్రాద్రి జిల్లా కలెక్టరే రంగంలోకి దిగి.,రెవెన్యూ మైనింగ్ అధికారుల్ని పంపినా., వీరి మాట ఎవరూ పట్టించుకోవడంలేదు. మీ లెక్కెంత అన్న చందంగా వినాయకపురం, దబ్బతోగు, అనంతారం ఏజన్సీ గ్రామాల మధ్యనున్న అటవీ ప్రాంతంలో విచ్చల విడిగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఈ అమూల్యమైన మినరల్‌ని దోచేసి రవాణా చేసేస్తున్నాయి. కనీస భయం లేదు. ప్రభుత్వ యంత్రాంగం ఉంటుంది., వారు అడ్డుకుంటే కేసులౌతాయే అనే బెదురే కనపడ్డం లేదు. ఇంతకుమునుపు చెప్పుకున్నట్లు అధికార కాంగ్రెస్ లోని నలుగురు వ్యక్తులు ఈ మాఫియాకి నాయకత్వం వహిస్తున్నట్లు వార్తలు వినవస్తున్నాయి.

ఈ ముఠాలోని ఓ సభ్యుడు ఓ పత్రికావిలేకరికి ఫోన్‌చేసి "కంగారు పడి వార్తలు రాయకండి కూర్చుని మాట్లాడుకుందాం" అంటూ "రాజబారం" నడిపేందుకు యత్నించడం చూస్తే ఖచ్చితంగా అధికార కాంగ్రెస్ అండదండలు మెండుగా ఉన్నట్లే. సరే ఏపార్టీ అధికారంలో ఉన్నా ఇలాంటివి తప్పవు గానీ.,ఎక్కడా ఇంత అన్యాయం ఉండదు. ప్రతీ దానికీ గుట్టుమట్టు ఉంటుంది. రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల పట్ల గౌరవంతో మసలుకోవాలి. అలాంటిది పోయి వారిముందరే సవాల్ విసురుతున్న చందంగా మాఫియా చెలరేగిపోతుంటే.,ఇది సమాజ హితానికి ఎపాటి ఆరోగ్యమో అందరూ ఆలోచించాలి.

### ఏజన్సీలో ఖనిజ దోపిడి

ఈ ఎర్రమట్టి దోపిడీ నేరుగా ఏజన్సీలోనే సాగుతున్నది. పెద్ద పెద్ద డిగ్గింగ్ యంత్రాల సాయంతో పగలూ రాత్రీ విచ్చలవిడిగా నేలను తవ్వేస్తున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలయినా వెళ్ళడానికి వీలులేని ప్రదేశాలను ఎన్నుకుని దందా సాగిస్తున్నారు. అటు అటవీశాఖకు లేదా రెవెన్యూకి తెలియదని ఎలా అనుకోగలం.

2వ పేజీలో...



16వ పేజీలో...

# అడవి తల్లి అందం ఎంత కమనీయం..!!

పాపకొల్లు అటవీ ప్రాంతం మానవాళికి ప్రకృతి వరం ..

అక్కడ ఆనందం, ఆహ్లాదం, సౌందర్యం కనులవిందు ..

ఒక్కసారి చూస్తే మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తోంది

జూలూరుపాడు, ప్రభాతవార్త

ఒకప్పుడు జూలూరుపాడు ప్రాంతం అంతా దట్టమైన అటవీ ప్రాంతంగానే ఉండేది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆనాడు ఉన్న చిన్న చిన్న ఊళ్లన్నీ అడవి ప్రాంత సరిహద్దుల్లో




2వ పేజీలో...

# ఆస్తికోసమే కోడలి పథకం

సినిమా స్టైల్లో చోరీకి విఫల యత్నం...

అడ్డొస్తే అత్తామామలను హతం చేయాలంటూ వ్యూహం...

వివరాలు వెల్లడించిన డీఎస్పీ సతీష్ కుమార్...

పాల్వంచ క్రైమ్, నవంబర్ 6 ప్రభాతవార్త: తన మామ డ్యూటీ చేసిన సమయంలో సంపాదించిన సొమ్ము... పదవి విరమణ పొందిన తరువాత వచ్చిన డబ్బులు.. నగలు.. ఇతర ఆస్తి పత్రాలు గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ... ఎలాగైనా ఆ సొత్తు కాజేయాలని కోడలు పథకం రచించింది అచ్చం సినిమా స్టైల్ లో తన అత్తమామలను బెదిరించి అవసరమైతే హత్య చేసైనా సరే ఆ డబ్బును కాజేయాలని కుట్ర పన్నింది. ఈ కుట్రలో తన కన్న తండ్రి తో పాటు తనకు పుట్టిన కుమారుడిని సైతం వాడుకుంది. తమకు సముచిత స్థానం ఇవ్వడం

# లిఫ్టు ట్రాన్స్ఫార్మర్ల కాపర్ దొంగల జాడేది

కంచే చేను మేసిన చందంగా ఇంటి దొంగల పనేనా !!

ఎండుతున్న పంటలు రైతుల గోడు పట్టని ఇరిగేషన్ అధికారులు!!

అనుమానిత నేరస్తుల కు వంతపడుతున్న నాయకులు

నిస్తేజంగా మారిన ఖాకీల పరిస్థితి

మధిర, ప్రభాతవార్త

మధిర మండల పరిధిలోని జాలిముడి రొంపిమల్ల రామచంద్రపురం గ్రామాల రైతులకు లిఫ్ట్ ద్వారా నీటిని అందించే ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపర్ ను గుర్తుతెలియని దొంగలు అపహరించుకు పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. నెల రోజుల క్రితం చోరీ జరిగిన తర్వాత ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనతో లిఫ్ట్ కమిటీ చైర్మన్ కరివేదరాంబాబు మధిర రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే.





2వ పేజీలో...

## మరీ ఇంత బరితెగింపా

**(మొదటి పేజీ తరువాయి..)**

వారిపట్ల ఈ ముఠా సభ్యులకు ఇంత చిన్నచూపు కనిపిస్తున్నదంటే వారితో ఏదేని లాలూచీ లేకుండానే ఉందంటారా. ఎదో సంబంధాలు ఖచ్చితంగా ఉండి ఉండాలి. అందుకే ఈ శాఖలు నోరెత్తడంలేదనే ఆరోపణలు సహజంగానే వినిపిస్తున్నాయి. నిజంగా వీళ్ళకి ఏలికా లేకపోతే.,ఒక్కసారి మైనింగ్ ప్రాంతానికి వెళ్లి చూస్తే గుండెలు పగులుతాయి. ఎంత లోతు గోతులు పెట్టేస్తున్నారో, ఎంత వినాశనానికి కారకులౌతున్నారో అర్థమవుతుంది. అప్పుడైనా తమకు కొన్ని అధికారాలున్నాయని గుర్తొస్తుందేమో.

**పర్యావరణానికి గొడ్డలి పెట్టు**

నేలను ఇలా అడ్డగోలుగా తవ్వేయడం మూలంగా పర్యావరణానికి పెను విఘాతం కలుగుతుందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సారవంతమైన ప్రైమరీ లేయర్స్ పోవడం వల్ల సారమంతా హీనదశకు చేరుతుంది. భౌతిక లక్షణాలన్నీ అంతరించి సహజ సిద్ధమైన రీజనరేషన్ కోల్పోతాము. దీనివల్ల జీవవైవిధ్య సమతుల్యత దక్కదు. తవ్వకాల కోసం పనిచేసే భారీ యంత్రాల కాలుష్యం ప్రజల ప్రాణాలకు సంకటంగా మారుతుంది. ఇలా ఒకటి కాదు పర్యావరణ శాస్త్రవేత్తలు వారి అధ్యయనంలో ఎన్నో విషయాలు వెల్లడించిన సంగతి మనకు తెలుసు. ఇలాంటి పరిస్థితుల్లో పగలూ రాత్రీ మట్టి తవ్వకాలు నిర్విఘ్నంగా సాగుతున్నా ఎవరూ ఆపకపోతే ఇక మన మనుగడని ఎవరు కాపాడగలరు. చివరిగా ఓమాట. ఇక్కడ ఈ విషయం బహుశా అసందర్భమే అయినా "ఖమ్మం జిల్లా అడవిమల్లేల పరిధి సర్వే నెంబర్లు 11,12,13,29,30,31 లోని తమ పట్టా భూముల్ని మిషన్‌కాకతీయ పథకంలో చేర్చారంటూ ఓ బాధిత రైతు తెలంగాణా హైకోర్టులో సవాల్ చేసిన కేసులో గౌరవ జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి వాఖ్యానం ఆలోచింపచేసేదిగా ఉంది. అసలు ఈ రెవెన్యూ శాఖని తీసేస్తే తప్ప పరిస్థితులు చక్కబడవని ఆయన అన్నారు." ఈ విషయాన్ని ఓ ప్రముఖ పత్రిక అచ్చేసింది కూడా.

## ఆస్తికోసమే కోడలి పథకం

**(మొదటి పేజీ తరువాయి..)**

లేదని భావించి ఈ దారుణానికొడిగట్టింది అయితే అసలు వారు సొత్తు కాజేయకముందే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు... అనుకున్నదొకటి... అయినది ఇంకొకటి... అన్నచందంగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా... అసలు వాస్తవాలు బయట పడ్డాయి.. ఇందుకు సంబంధించిన వివరాలను పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం అర్ధరాత్రి 2 గుంటల సమయంలో పాల్వంచ పట్టణ పరిధిలో దమ్మపేట సుంటర్ దగ్గరలో ఉన్న మారుతి సుజుకి షో రూమ్ దగ్గర ఉన్న అమ్మల గార్డెన్ సమీపంలో 2 కార్లలో కొందరు అనుమానిత వ్యక్తులు ఉండగా నైట్ పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న పాల్వంచ పోలీసులు అనుమానంగా ఉన్న వారిని సోదా చేసారు. వారి వద్ద ఒక కత్తి, రెండు ఐరన్ రాడ్ లు, మంకీ కాప్ తారస పడ్డాయి. దింతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా... పాల్వంచ దమ్మపేట సెంటర్కు చెందిన అబ్దుల్ రసూల్ తన తల్లి అయిన ఫరా సుల్తానా దగ్గర ఉన్న డబ్బులు దొంగతనం చేయడానికి వచ్చారని, ఎవరైనా అడ్డువస్తే వారిని చంపి అయిన డబ్బులు తీసుకుని రావాలని కత్తి, ఐరన్ రాడ్ లు, 4 మంకీ కాప్స్ తీసుకుని వచ్చామని అన్నారు. దీనికి అబ్దుల్ రసూల్ భార్య ఇసత్ , ఆమె కొడుకు అబ్దుల్ వాజిద్, ఇస్రత్ తండ్రి మొహమ్మద్ ఒస్మాన్ లు కలిసి పథకం ప్రకారం మొహమ్మద్ ఒస్మాన్ తనతో పాటు, తనకు తెలిసిన బచ్చన్నగుడం, హైదరాబాద్ లకు చెందిన 8 మంది వ్యక్తులను మాట్లాడుకుని ఒక పథకం ప్రకారం పాల్వంచ వచ్చారు. అబ్దుల్ రసూల్ ఇంటి వద్ద రెక్కి నిర్వహిస్తుండగా పెట్రోల్లింగ్ లో ఉన్న పాల్వం టౌన్ ఎస్సై కే.సుమన్ వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.

వారిని గురువారం జుడిషియల్ రిమాండి నిమిత్తం కోర్ట్ లో హాజరుపర్చారు. నిందితుల వద్ద నుండి ఒక కత్తి, రెండు ఐరన్ రాడ్లు, నాలుగు మంకీ టోపీలు, 8 సెల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐ సతీష్, ఎస్సైలు సుమన్, ఎస్సై కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.

బ్లూ కోర్టు సిబ్బంది హుస్సేన్, అబ్బురం, స్టాఫ్ అండ్ టీం కు డి.ఎస్.పి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## లిఫ్టు ట్రాన్స్ఫార్మర్ల కాపర్ దొంగల జాడేది

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇందుకు సంబంధించి పోలీస్ శాఖ దర్యాప్తులో భాగంగా ఇరిగేషన్ శాఖ అధికారులు లిఫ్టుల వద్ద ఉన్న 500 కే వి , 150 కెవి ట్రాన్స్ఫార్మర్ల నుండి చోరీ కాపాడిన కాపర్ విలువ తో పాటు జరిగిన నష్టం సుమారు రూ.18 లక్షల పైగా ఉంటుందని నివేదికను పోలీసులకు అందజేయడం తెలిసిందే. అయితే విచారణ చేపట్టిన పోలీసులకు ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాలుగా చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తులపై వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులో తో క్రోడీకరించి సమాచారాన్ని సేకరిస్తున్న క్రమంలో ఈ సంఘటనలకు పాల్పడినవారు పంప్ హౌస్ లిఫ్టుల పర్యవేక్షణ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అత్యంత విశ్వసనీయమైన వ్యక్తులు పరోక్షంగా ఈ చోరీ సంఘటనకు బాధ్యులుగా తెలిసినట్లు సమాచారం. ఇదే అంశాన్ని ఆయకట్టు రైతాంగం అనుమానాలు వ్యక్తం చేసి వారు సేకరించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేసినట్లు తెలిసింది. ఈ విషయమై లోతైన దర్యాప్తు నిర్వహిస్తున్న క్రమంలో పోలీసు విధులకు కొంతమంది రాజకీయ నాయకులు అధికార పార్టీ హోదాను అడ్డం పెట్టుకొని పైరవీలు చేస్తూ నేరస్తులకు రక్షణ కవచంగా నిలవడం జరుగుతున్నదన్న సమాచారం విశ్వసనీయంగా తెలిసింది. కంచే చేనుమేసిందన్న చందంగా విచారంలో వెలుగు చూసి అంశాన్ని పక్కదారి పట్టించే విధంగా నేరస్తులకు అండగా ఒకరిద్దరు నాయకులు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇరిగేషన్ శాఖ అంచనావేసిన మేరకు రూ 18 లక్షల మేర నష్టం జరిగిన నేపథ్యంలో ట్రాన్స్ఫార్మర్లను పునరుద్ధరించేందుకు ఇరిగేషన్ యంత్రాంగం సంసిద్ధంగా అవసరమైన చర్యలు చేపట్టేందుకు తాత్సారం చేస్తున్న పరిస్థితి. ఈ ట్రాన్స్ఫార్మర్లను మరమ్మతులు చేర్పించడం కోసం టెండర్లు పిలవాల్సి ఉండగా ఈ విషయం ప్రత్యేకించి డిప్యూటీ సీఎం చొరవ చూపినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ల పునరుద్ధరణ ప్రక్రియ లేకపోతే లిఫ్టుల కింద సాగు చేస్తున్న సుమారు 400 ఎకరాల మొక్కజొన్న పంట పొలాలకు నీరందించలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు జాలిముడి ప్రాజెక్టు నుండి మంచినీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన మరో ట్రాన్స్ఫార్మర్ కు చెందిన కాపర్ ను కూడా ఈ సంఘటనకు కొద్ది రోజుల ముందే చోరీకి గురి కావడం, వరుస క్రమంలో గిఫ్ట్ కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న విలువైన కాపర్ ను దొంగలు చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగినట్లు తెలిసింది, అలాగే గ్రామాల పరిధిలో సుమారు 15 మంది రైతులకు సంబంధించి మోటర్లు దొంగలు అపహరించుకుపోయిన సంఘటనలు అనధికారికంగా వెలుగు చూడడం గమనార్హం. నిందితులను గుర్తించడంలో పోలీసులు అలసత్వం వహిస్తున్నారా లేక నాయకుల ఒత్తిడి లకు లొంగి నేరస్తులను అదుపులోకి తీసుకోకుండా వదిలేస్తున్నారా అనేది ప్రశ్నగా మారింది.

ఇది ఇలా ఉండగా ఇటీవల రైతులకు సంబంధించి ప్రతి ఒక్క నీటిబొట్టును సద్వినియోగం చేసుకున్న దిశగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భగీరథ ప్రయత్నాల్లో చేపట్టిన జాలిముడి ప్రాజెక్టు కింద ఉన్న లిఫ్టుల తో పాటు ఇతర లిఫ్టులు పనిచేసేందుకు ఇరిగేషన్ శాఖ పరిధిలోని అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కాగా ప్రస్తుతం లిఫ్టుల వద్ద పరిస్థితులు అగమ్య గోచరంగా తయారు కావడం, పర్యవేక్షణ నిర్వహించాల్సిన యంత్రాంగం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితులతో రైతులకు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పోలీసులు పారదర్శకమైన విచారణ నిర్వహించి బాధ్యులైన నిందితులను అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని రైతుల కోరుతున్నారు. అలాగే లిఫ్టులు పంపుసెట్లు పూర్తిస్థాయిలో పనిచేసేలా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయకట్టు రైతాంగం కోరుతుంది.

## ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :** వానాకాలం ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేందుకు మిల్లర్లు తమకు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని సిద్ధార్థ రైస్ మిల్లును గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుకు చేరిన ధాన్యం లారీల వివరాలలు, తేమశాతం, నాణ్యతను మిల్లు యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో గత పదిరోజుల నుండి ధాన్యం రైస్ మిల్లులకు రాలేదని, ప్రస్తుతం మిల్లులకు ధాన్యం వస్తుందని, వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుబడి చేసుకునేలా రైస్ మిల్లర్లు తమకు సహకరించాలన్నారు. ధాన్యం బస్తాలు నిల్వకు సరిపడ స్థలం, హమాలీలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే దిగుమతి చేసుకోవాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం దిగుమతిలో ఆలస్యం చేయకుండా మిల్లులో ధాన్యం దిగుమతి చేసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## శిశు విక్రయాలు,బాల్య వివాహాల పట్ల ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జి.చందన,జి. సరిత






**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 6** గురువారం ఉదయాదిత్య భవన్ లో మహిళా,శిశు సంక్షేమ,సంక్షేమ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూజిల్లాలో పాఠశాలలు, అంగన్వాడీ, శిశు సంరక్షణ కేంద్రాలు సందర్శించి పిల్లల సంక్షేమం, భద్రత, విద్యా సదుపాయాలు ఆరోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టి శిశు విక్రయాలు, బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లలు విద్య పట్ల ఆకర్షితులై చదువుకుంటే జీవితం బాగుంటుందనేలా వారిని ప్రోత్సహించాలని చెప్పారు.పిల్లల భద్రతపై పాఠశాల స్థాయిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని సూచించారు. పాఠశాలల్లో శానిటేషన్, తాగునీరు, మూత్ర శాలలు శుభ్రంగా ఉంచుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, వారిని సొంత బిడ్డలా కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అందించే ప్రతిరూపాయ చివరి పిల్లవాడి వరకు అందే విధంగా చూడాలని కోరారు.జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పీడీ,బి సి సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి డి టిడి ఒ చత్రు నాయక్, ట్రైబల్ ఆర్ సి ఓ. బలరాం ,డి సి పి ఓ గణేష్,ఎంఈఓ లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన మామిడాల విద్యార్థులు.

**తిప్పర్తి నవంబర్ 6 ప్రభాతవార్త**



తిప్పర్తి మండలం లోని మామిడాల హై స్కూల్ విద్యార్థులు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హ్యాండ్ బాల్ ఉమ్మడి జిల్లా సెలక్షన్స్ లో 14 సంవత్సరాల బాలికల విభాగంలో జెర్రిపోతుల కీర్తి, బాలుర విభాగంలో బుచ్చాల రాంచరణ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కొమరాజు యాదగిరి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెలలోనే నారాయణపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని, మా విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కు ఉత్తమ శిక్షణ ను ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ బేడుదూరి సురేందర్ రెడ్డి ని ప్రధానోపాధ్యాయులు, పాఠశాల స్టాఫ్ !! గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు అభినందించారు.

## యాచకులకు దుప్పట్ల పంపిణీ

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయం పరిసరాల్లోని యాచకులకు గురువారం ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ దుప్పట్లు అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చలికి వణుకుతున్న యాచకులు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతిఒక్కరిలో సేవాభావం పెరగాలని, చలికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు తమవంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న హరికృష్ణను పలువురు అభినందించారు.

# హత్యా కేసులో నిందితులను గుర్తించేదెన్నడూ

### తల్లాడలో సిపిఎం నిరసన ర్యాలీ

*తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త*

సామినేని రామారావు హత్య కేసులో నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటి ఆధ్వ ర్యం లో గురువారం నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామంలో సిపిఎం పార్టీలో సామినేని రామారావు ఉన్నంత కాలం మనం గ్రామంలో ముందుకు పోలేమనే అక్కసుతో ఆ గ్రామ కాంగ్రెస్



నాయకులే రామారావును హత మార్చే విధంగా కుట్రలు చేసి హత్య చేయించారన్నారు. హత్య అయి ఎనిమిది రోజులు కావస్తున్నా ఇంత వరకు నిందితులను గుర్తించలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దీని వెనుక మంత్రి మల్లు భట్టి విక్రమార్క హస్తం ఉండటం వల్లే ఇప్పటివరకు నిందితులను పట్టుకోవడంలో పోలీస్‌లు నిస్స హాయత చూపిస్తున్నారని ఆరోపించారు. ఇప్ప టికైనా హత్యకు సంబంధించి నిందితులను గుర్తిం చి కఠినంగా శిక్షించాలని, పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం సత్య నారా యణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, పులి వెంకట నర్సయ్య, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, బొంతు రాంబాబు, కళ్యాణపు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తికోసమే కోడలి పథకం..

### సినిమా స్టైల్లో చోరీకి విఫల యత్నం...
### అడ్డొస్తే అత్తామామలను హతం చేయాలంటూ వ్యూహం...
### వివరాలు వెల్లడించిన డీఎస్పీ సతీష్

*.పాల్వంచ క్రైమ్, నవంబర్ 6 ప్రభాతవార్త:*

తన మామ డ్యూటీ చేసిన సమయంలో సంపాదించిన సొమ్ము... పదవి విరమణ పొందిన తరువాత వచ్చిన డబ్బులు.. నగలు.. ఇతర ఆస్తి పత్రాలు గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ... ఎలాగైనా ఆ సొత్తు కాజేయాలని కోడలు పథకం రచించింది అచ్చం సినిమా స్టైల్ లో తన అత్తమామలను బెదిరించి అవసరమైతే హత్య చేసైనా సరే ఆ డబ్బును కాజేయాలని కుట్ర పన్నింది. ఈ కుట్రలో తన కన్న తండ్రి తో పాటు తనకు పుట్టిన కుమారుడిని సైతం వాడుకుంది. తమకు సముచిత స్థానం ఇవ్వడం లేదని భావించి ఈ దారుణానికొడిగట్టింది అయితే అసలు వారు సొత్తు కాజేయకముందే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు... అనుకున్నదొకటి... అయినది ఇంకొకటి... అన్నచందంగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా... అసలు వాస్తవాలు బయటపడ్డాయి.. ఇందుకు సంబంధించిన వివరాలను పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం అర్ధరాత్రి 2 గుంటల సమయంలో పాల్వంచ పట్టణ పరిధిలో దమ్మపేట సుంటర్ దగ్గరలో ఉన్న మారుతి సుజుకి షో రూమ్ దగ్గర ఉన్న అమ్మల గార్డెన్ సమీపంలో 2 కార్లలో కొందరు అనుమానిత వ్యక్తులు ఉండగా నైట్ పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న పాల్వంచ పోలీసులు అనుమానంగా ఉన్న వారిని సోదా చేసారు. వారి వద్ద ఒక కత్తి, రెండు ఐరన్ రాడ్ లు, మంకీ కాప్ తారస పడ్డాయి. దింతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా... పాల్వంచ దమ్మపేట సెంటర్కు చెందిన అబ్దుల్ రసూల్ తన తల్లి అయిన ఫరా సుల్తాన దగ్గర ఉన్న డబ్బులు దొంగతనం చేయడానికి వచ్చారని, ఎవరైనా అడ్డువస్తే వారిని చంపి అయిన డబ్బులు తీసుకుని రావాలని కత్తి, ఐరన్ రాడ్ లు, 4 మంకీ కాప్స్ తీసుకుని వచ్చామని అన్నారు. దీనికి అబ్దుల్ రసూల్ భార్య



ఇస్రత్ , ఆమె కొడుకు అబ్దుల్ వాజిద్, ఇస్రత్ తండ్రి మొహమ్మద్ ఒస్మాన్ లు కలిసి పథకం ప్రకారం మొహమ్మద్ ఒస్మాన్ తనతో పాటు, తనకు తెలిసిన బచ్చన్నగుడం, హైదరాబాద్ లకు చెందిన 8 మంది వ్యక్తులను మాట్లాడుకుని ఒక పథకం ప్రకారం పాల్వంచ వచ్చారు. అబ్దుల్ రసూల్ ఇంటి వద్ద రెక్కి నిర్వహిస్తుండగా పెట్రోల్లింగ్ లో ఉన్న పాల్వం టౌన్ ఎస్సై కే.సుమన్ వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. వారిని గురువారం జుడిషియల్ రిమాండి నిమిత్తం కోర్ట్ లో హాజరుపర్చారు. నిందితుల వద్ద నుండి ఒక కత్తి, రెండు ఐరన్ రాడ్లు, నాలుగు మంకీ టోపీలు, 8 సెల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐ సతీష్, ఎస్హెచ్ఓ సుమన్, ఎస్సై కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు. బ్లూ కోర్టు సిబ్బంది హుస్సేన్, అబ్బురం, స్టాప్ అండ్ టీం కు డి.ఎస్.పి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సింగరేణిలో సిమెంట్ చోరీ...

### ప్రయివేట్ నిర్మాణాలకు సంస్థ సిమెంట్..
### చోద్యం చూస్తున్న సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్లు...

*కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థకు చెందిన సిమెంట్ ను సంస్థలో జరిగే నిర్మాణ పనులకు మాత్రమే వినియోగించాలి. ఐతే దీనికి విరుద్ధంగా .. సిమెంట్ను ఓ కాంట్రాక్టర్ తన ఇంటి నిర్మాణం కోసం వినియోగిస్తున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని నందా తండా పంచాయతీ బంజారాహిల్స్ కాలనీ వద్ద సింగరేణి కొత్తగూడెం కాంట్రాక్టర్ సిమెంట్ ను తన ఇంటి నిర్మాణం



కోసం వినియోగిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు సింగరేణి ఎస్ అండ్ పిసి ఇంటెలిజెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. చుంచుపల్లి మండలం నంద తండా గ్రామపంచాయతీ పరిధిలో బంజారాహిల్స్



రోడ్ నెంబర్ 1లో ఇల్లు నిర్మించుకుంటున్న ఓ వ్యక్తి సింగరేణి సంస్థ సిమెంటును దొంగలిచ్చినట్లు సమాచారంతో వెంటనే అక్కడికి చేరుకొని సింగరేణి అధికారులు ఐదు బస్తాల సిమెంటును రికవరీ చేశారు. ఈ విషయం పైన సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. చర్యలు తీసుకుంటారో లేదా జాప్యం చేస్తారా వేచి చూడాలి....

# ఇల్లెందులో గంజాయి రవాణా ముఠా అరెస్ట్

*ఇల్లెందుటౌన్, నవంబర్ 6, ప్రభాతవార్త:*

ఈజీ మనీ ఆశతో యువత గంజాయి రవాణాలోకి దిగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు డ్రగ్స్‌పై విస్తృత ప్రచారం చేస్తున్నప్పటికీ యువతలో మార్పు రావడం లేదు. తాజాగా, ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో గురువారం సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై హసీనా నేతృత్వంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా ఏడుగురు అంతరాష్ట్ర గంజాయి ముఠా సభ్యులు పట్టుబడ్డారు వీరంతా యువకులే కావడం గమనార్హం.ఒడిస్సా నుంచి



హైదరాబాద్‌కు అక్రమ రవాణా: ఒక కారు, రెండు ద్విచక్రవాహనాల్లో 20 కేజీల గంజాయి (రూ.9.93 లక్షల విలువ), గంజాయి ఆయిల్ (రూ.12.5 లక్షల విలువ)స్వాధీనం. పట్టుబడిన వారు హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు చెందిన సూర ప్రభు, వాసంశెట్టి నరసింహా, సాయికిరణ్, సఫావత్ హనుమంతు, ఆవుల నవీన్, నక్క నాగ ప్రణదీప్, చింతడ సాయికుమార్, బీవర చరణ్ తేజ్. వీరిలో ఒకరు మైనర్స్వాధీనం: కారు, రెండు బైకులు పోలీసుల ఆధీనంలోగంజాయికి బానిసలు అవుతున్న యువత రవాణాలోనూ కీలకంగా మారుతుండటం సమాజానికి హెచ్చరికగా నిలుస్తోంది. కేసు నమోదుచేశారు.

## నేరాలు-దారుణాలు

# తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా నల్లమోతు, రావుల

*తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త*



తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా నల్లమోతు మోహన్‌రావు, రావుల రాజబాబులను ఎన్నుకున్నారు. తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ గురువారం తల్లాడ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ మహాసభలో ముందుగా సీనియర్ నాయకులు సాయిని ప్రకాష్ రావు జెండా ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ మహాసభలో డివిజన్ అధ్యక్షులుగా నల్లమోతు మోహన్‌రావు, కార్యదర్శిగా రావుల రాజబాబుతో పాటు 17 మందితో నూతన కమిటిను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సత్తుపల్లి డివిజన్ నాయకులు శీలం ఫకీరమ్మ, ముదిగొండ అంజయ్య, మాదాల వెంకటేశ్వరరావు, అర్వపల్లి గోపాలరావు, అరవపల్లి జగన్ మోహన్‌రావు, కొత్తా సత్యనారాయణ, బాల బుచ్చయ్య, రాజారావు పాల్గొన్నారు.

# ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించిన డిఎస్ఓ



*తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త*

జిల్లా సివిల్ సప్లై అధికారి డి.చందన్‌కుమార్ పలు సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాలను గురువారం పరిశీలించారు. సివిల్ సప్లై డిటి కిరణ్‌తో కలిసి కొత్తగా ఏజెన్సీ ద్వారా ఇచ్చిన మీటర్లను సంబంధిత మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో ట్యాగ్ చేయడం లాంటి వాటిని పరిశీలించారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కేంద్రం కుట్రకు స్వదేశీ వ్యవసాయం బలి




*తల్లాడ, నవంబర్ 06, ప్రభాతవార్త*

రైతులను వ్యవసాయం నుండి దూరం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శనరావు ఆరోపించారు. తల్లాడ వాసవి కళ్యాణ మండపంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సత్తుపల్లి డివిజన్ మహాసభలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులకు వ్యవసాయాన్ని దూరం చేసి, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని ధ్వజమెత్తారు. అమెరికా నుండి పత్తి, గోధుమలు, మాంసం విక్రయాలకు అనుమతి ఇస్తూ నరేంద్ర మోడి ప్రభుత్వం స్వదేశీ వ్యవసాయానికి మంగళం పాడేందుకు సిద్ధమౌతోందని ఆరోపించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధంగా ప్రత్తి రైతులను మోసం చేస్తున్నాయని, ఎకరానికి 8 క్వింటాళ్ళ పత్తిని విక్రయాలు జరిపిందేందుకు తేమ శాతం పేరుతో ముప్పుతిప్పలు పెడుతున్నారని, నిబంధనలు ఎత్తివేసి రైతులపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా రూ.8110లకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు సాయినేని ప్రకాశరావు జెండా ఆవిష్కరించగా జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, బొంతు రాంబాబు, ఐనాల రామలింగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**బూర్గంపహాడ్, నవంబర్ 7,ప్రభాతవార్త:**


బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు భద్రాచలం నేతాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరంలో అపారమైన అనుభవం కలిగిన లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ అవసరమైన వారికి ఉచితంగా షుగర్ పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి ఉచితంగా షుగర్ పరీక్ష చేసి ఉచితంగా మందులు అంద చేసామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో అధునాతన వసతులతో కూడిన వైద్యం అందించాలనే లక్ష్యంతో భద్రాచల పట్టణంలో నేతాజీ హాస్పిటల్ ను ప్రారంభించమని తెలియజేశారు.మా హాస్పిటల్ నందు ఎల్లప్పుడూ అనుభవం కలిగిన లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్




శ్రీనివాసరావు గడ్డం, ఎముకల వైద్య నిపుణులు , ఆర్థోపెడిక్ డాక్టర్ హేమంత్ కాకర్ల ప్రతిరోజు అందుబాటులో ఉంటాలని తెలిపారు. అలాగే మా హాస్పిటల్ నందు జనరల్ సర్జరీ విభాగంలో చిన్న ఆపరేషన్, పెద్దా ఆపరేషన్ , గర్భాశయంలో గడ్డలకు, నీటి బుడగలు , 24 గంటల నొప్పి, గ్యాస్ సంబంధిత సమస్యలు , అలాగే ఆర్థోపెడిక్ లో అన్ని రకాల ఆపరేషన్ లు అందుబాటులో ఉంటాయి అని తెలిపారు .ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ డాక్టర్ నరసింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## దైవకార్యానికి మేమున్నా అంటూ యువత ముందుకు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం గ్రామానికి చెందిన యువత ఒక దైవ కార్యక్రమంలో మేమున్నాం అంటూ ముందుకు వచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడం పలువురి మన్ననలు పొందడం ఆదర్శంగా నిలిచింది.. వివరాల్లోకి వెళితే దుమ్ముగూడెం గ్రామం వద్ద గోదావరి సమీపంలో పూర్వీకులు నందీశ్వర ఆలయాన్ని నిర్మించారు కాలక్రమేనా గోదావరి వద్ద నందుల రేవు సమీపంలో భక్తులు పూజలు అందుకుంటున్న నందులు చుట్టూ ముళ్ళపొదలు పెరిగిపోవడం అలాగే భక్తులు పూజించే నందులు ఎండ వానకు తడుస్తూ ఉండడంతో అది గమనించిన గ్రామ యువత నందీశ్వర ఆలయం అభివృద్ధి చేయుటకు నడుంబిగించింది కార్తీక మాసం సందర్భంగా గ్రామంలో ఉన్న భక్తులే



కాకుండా ఇతర గ్రామాల నుండి కూడా అనేకమంది భక్తులు నందీశ్వర ఆలయానికి వచ్చి వెళుతుంటారు దీంతో గ్రామానికి చెందిన యువత నందీశ్వర ఆలయం వద్ద పిచ్చి మొక్కలను పొదలను తొలగించి నందులపైన షెడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు కొంతమంది దాతల సహకారంతో షెడ్డు పనులు ప్రారంభించి నిర్మిస్తుండడంతో గ్రామస్తులు ఆ యువతను అభినందిస్తున్నారు భక్తులు కూడా తమకు అసౌకర్యం కలగకుండా నందీశ్వర ఆలయం చుట్టూ శుభ్రపరిచి నందులపైన షెడ్డు నిర్మాణానికి పూనుకున్న యువతను అభినందిస్తున్నారు అలాగే యువత దైవకార్యానికి ముందుకు వచ్చి నందీశ్వర ఆలయం అభివృద్ధి చేయడం అభినందించదగ్గ విషయమని పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## హైకోర్టు ఆదేశాలతో క్రీడా మైదానం పరిశీలన...

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ సీతానగరం గ్రామ సమీపంలో ఉన్న క్రీడ మైదానానికి సంబంధించిన స్థలాన్ని హైకోర్టు ఆదేశాలతో దుమ్ముగూడెం మండల అధికారులు గురువారం పరిశీలించారు 2022 సంవత్సరంలో పర్ణశాల గ్రామపంచాయతీకి క్రీడా మైదానం కోసం ఆనాటి మండల అధికారులు సీతానగరం గ్రామం సమీపంలో స్థలాన్ని కేటాయించారు అట్టి స్థలంలో అప్పుడు ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో క్రీడా మైదానం కోసం పనులు ప్రారంభించి 90 పనులు పూర్తి చేయగా అట్టి స్థలం మాదంటూ కొందరు పనులను అడ్డగించారు దీంతో ఆనాటి పర్ణశాల సర్పంచ్ హైకోర్టును ఆశ్రయించారు అట్టి స్థలం



పంచాయితీకి మూడు వారాల్లో అప్పగించాలని తెలంగాణ హైకోర్టు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది హైకోర్టు ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండల అధికారులు అట్టి స్థలాన్ని గురువారం పరిశీలించారు నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నారు...

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఏహెచ్ఎస్ ఆర్లగూడెం విద్యార్థులు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**


బుధవారం ఖమ్మంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లాస్థాయి అండర్ 17 హ్యాండ్ బాల్ బాలుర ఎంపికలలో ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం నుండి ఐదుగురు విద్యార్థులు పాల్గొనగా అందులో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు మహబూబ్ నగర్ జిల్లా లో జరుగుతాయని అందులో ఏహెచ్ఎస్ ఆర్గఊడెం పాఠశాల విద్యార్థులు పి అఖిల్ టెన్త్ క్లాస్, ఎం అఖిల్ విక్రమ్ టెన్త్ క్లాస్ విద్యార్థులు పాల్గొంటారని పాఠశాల పీజీ హెడ్మాస్టర్, కే.సోమశేఖర్ పిడి ఎం.వసంతం తెలియజేశారు. ఈ విద్యార్థులు




రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావటం పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు కే.లక్ష్మణరావు, టీ.వెంకటేశ్వర్లు, పీ.లక్ష్మయ్య, బీ.రాజు, ఏ.రామచంద్ర, ఎం.పాపారావు, లింగమూర్తి, వార్డెన్ వారిని అభినందించారు.

## కోర్సులను సద్వినియోగం చేసుకోండి: ఐటీడీఏ పీవో

**భద్రాచలం ప్రభాతవార్త:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ. భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిదిలో గల గిరిజన నిరుద్యోగ యువతి యువకులకు డ్రోన్ సర్వీస్ టెక్నిషియన్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (ఫ్రంట్ ఆఫీస్) మరియు ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ అసెంబ్లీ ఆపరేటర్(కంప్యూటరు హార్డ్వేర్) కోర్సులలో రెండు నెలల పాటు ఉచిత భోజన వసతితో పాటు ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు మరియు శిక్షణ అనంతరం ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతి యువకులకు శిక్షణ అందించే కోర్సు వివరాలు డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్ కోర్సు కు ఏదైనా డిగ్రీ చదివి ఉండాలని వయస్సు 20 నుండి 30 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని, గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (ఫ్రంట్ ఆఫీస్) పదవ తరగతి లేదా ఆ పైన చదువులు చదివి ఉండాలని, 18 నుండి 30 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ అసెంబ్లీ ఆపరేటర్ (కంప్యూటర్ ఆపరేటర్) కోర్సుకు డిప్లొమా లేదా ఐటిఐ కోర్సు చేసి ఉండాలని 18 నుండి 30 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, గిరిజన యువతీ యువకులకు అవకాశం కల్పించబడునని ఆయన అన్నారు. కావున ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 07 తేదీ నుండి 17వ తేదీ వరకు భవిత సెల్, ఐటీడీఏ భద్రాచలం నందు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు.




## భద్రాచలం ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ సమావేశం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:**



శ్రీ సీతారామ చాంబర్స్ కామర్స్ ఎన్నికల సందర్భంగా భద్రాచలం ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్లెక్స్ ప్రింటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్, సభ్యులకు సభ్యత్వం కై కావలసిన పత్రాలు వివరాలు తెలియజేయడం జరిగింది. ఈ నెల 13 తేదీన సభ్యత్వాలను పూర్తి చేసి శ్రీ సీతారామ చాంబర్స్ కామర్స్ వారికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొలిపాక నరసింహస్వామి, కోశాధికారి బూరి రాధాకృష్ణ, సభ్యులు విజయ్, దూది సతీష్, ఎస్.కే నజీర్, శివ పాల్గొన్నారు.

## కళ్ళుండి విద్యార్థుల వైపు చూడలేని గుడ్డిది రాష్ట్ర ప్రభుత్వం

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:**

స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చినా స్పందించని ప్రభుత్వం విద్యార్థులకు విసుకు చెంది ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు మరియు విద్యార్థులు కలిసికట్టుగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ గారికి వినతి పత్రం మరియు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తున్నదని, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా వారిని విద్యకు దూరం చేయాలని చూస్తున్నదని ఖజానాలో డబ్బులు లేవు అని బుకాయిస్తున్నదని విమర్శించ్చారు. 13 లక్షల మంది విద్యార్థుల ఫీజు పెండింగ్లో ఉండటం వలన వారి భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, డబ్బు లేదని డిప్యూటీ సీఎం చెప్పడం హాస్యాస్పదం అని కొప్పుల రవీందర్ అన్నారు.ఒకపక్క ఒక్కో విద్యార్థికి 35000 చెల్లించవలసి ఉండగా గత రెండేళ్లుగా కొన్ని కోట్ల రూపాయలు బకాయిలు పేరుకుపోవడంతో బెస్ట్ అవైలబులి స్కీం కింద అడ్మిషన్లు పొందిన విద్యార్థుల భవిష్యత్తు ప్రైవేటు పాఠశాలలో ప్రశ్నార్థకంగా మారుతున్నది. మరోపక్క ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చుకోలేని పరిస్థితిలో కాలేజీ యజమాన్యాలు ఉన్నాయి.ఫీజు రీయింబర్స్మెంట్స్ స్కాలర్షిప్ కోసం ప్రభుత్వం చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వం 12000 కోట్లు టోకెన్లు ఇచ్చింది కానీ దీపావళి నాటికి 300 కోట్లు మాత్రమే విడుదల చేసిన తన అలవాటుగా వాగ్దాన బంగానికి పాల్పడింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీఎంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి 8500 కోట్లు పైచిలుక బకాయిలను చెల్లించాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇళ్లను మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చందు వర్ధన్,దినేష్. వివిధ కాలేజీ అధ్యాపక బృందాలు టీచింగ్ నాన్ టీచింగ్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

కొత్తగూడెం టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త:





ఈనెల 8,9 తేదీలు హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే జిల్లా రెజ్లింగ్ జట్టును ఈరోజు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో ఎంపిక చేసినట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీ హుస్సేన్ తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన 30 మంది క్రీడాకారులు ఎంపిక పోటీలలో పాల్గొనగా బరువు, వయసు, ను అనుసరించి వివిధ కేటగిరీలలో పోటీలను నిర్వహించ గా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని కాశీ హుస్సేన్ పేర్కొన్నారు. బాలుర విభాగంలో బి.సాయి, బి.విజయ్ కుమార్, ఏ.వెంకటప్రసాద్, ఎస్.వినయ్, బాలికల విభాగంలో యు. సంధ్య, ఐ .అనుప్రియ, ఐ.సానియా, పి. నందిని, ఎం.హర్షిత, రేణుక లు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. సీనియర్ రెజ్లింగ్ క్రీడాకారిని కోచ్, పీ.నిహారిక పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపిక పోటీల కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ, పి.డి స్వాతి, కోచ్‌లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమం

కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ తమ కొత్త బ్యాచ్ వైద్య విద్యార్థుల కోసం కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ప్రతి వైద్య విద్యార్థి విద్యా ప్రయాణంలో ఒక విశిష్టమైన మైలురాయిగా నిలుస్తుంది. మానవ దేహం పట్ల గౌరవం, బాధ్యత మరియు వైద్య నైతికత పట్ల అవగాహనను పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తుంది అని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు అన్నారు. వైద్య విద్యా ప్రక్రియలో మానవ దేహం చేసిన అపారమైన సహకారాన్ని గుర్తుచేస్తూ, ఈ కార్యక్రమం భవిష్యత్ వైద్య నిపుణుల్లో మానవతా విలువలను నాటే ప్రేరణగా నిలిచింది. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు సమిష్టిగా కాడావెరిక్ ప్రమాణం స్వీకరించి, శరీరదాతల దేహాలను అత్యున్నత గౌరవం, గాంభీర్యం మరియు సమగ్రతతో చూడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శరీరదాతల నిస్వార్థ సేవలకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప ప్రిన్సిపల్ మాట్లాడుతూ... శరీర దానం యొక్క పరమార్థం మరియు మానవతా ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు. శరీర దానం మానవత్వానికి చిహ్నమని, దాతలు సమాజానికి అందిస్తున్న ఈ నిబద్ధత వైద్య విద్యా అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. కళాశాల వైద్య విద్యా పరిశోధనలకు తమ అమూల్య దేహదానం ద్వారా సహకరించిన దాతల కుటుంబాలకు కళాశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ప్రజల్లో మానవతా సేవ పట్ల చైతన్యాన్ని పెంపొందించి, దేహదానం అనే మహోన్నత కర్మకు ప్రేరేపించడంలో సంస్థ అంకితభావంతో ఉందని ఉప ప్రిన్సిపల్ తెలిపారు. అదేవిధంగా, మా కళాశాలకు శరీర దానం కార్యక్రమంలో నిరంతర మద్దతు అందించిన ఝాన్సి రాణి కంటి, శరీర దానం ట్రస్ట్‌కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి అవగాహన కార్యక్రమాల ద్వారా కళాశాలకు శరీర దానాలు పెరిగి, వైద్య విద్యార్థులకు అనుభవాధారిత విద్యకు దోహదం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి అనాటమీ డాక్టర్ ప్రసన్న, వైద్య కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన

**- పాల్గొన్న జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి అశోక్ కుమార్**

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 6 ప్రభాతవార్త:




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల ప్రకారం, కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి బి అశోక్ కుమార్ చే కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు గురువారంన సైబర్ క్రైమ్, మత్తు పదార్థాల నియంత్రణ కొరకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి బి.అశోక్ కుమార్ మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో భారతదేశంలో సైబర్ క్రైమ్ కేసులు వృద్ధి చెందుతున్నాయని 2022లో 10.29 లక్షలు ఉన్న సైబర్ క్రైమ్ ఘటనలు 2024లో 22.68 లక్షలకు చేరుకున్నాయని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో వచ్చిన ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ ద్వారా ..36.45 లక్షలు మోసపోయినట్లు నమోదు అయ్యాయని ఈ నేరాల నివారణ కొరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన "ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ సి సి)" అనేక చర్యలు చేపడుతోందని ఇందులో భాగంగా 24,600 మంది పోలీస్ సిబ్బందికి ట్రైనింగ్ అందించబడిందని అలాగే 3,962 స్కైప్ ఐడీలు, 83,668 వాట్సాప్ అకౌంట్లు బ్లాక్ చేయబడ్డాయని. సైబర్ ఫ్రాడ్‌లపై ప్రజలకు సత్వర సహాయం కల్పించేందుకు 1930 హెల్ప్‌లైన్ నంబరు అందుబాటులో ఉందని అన్నారు. డ్రగ్స్ విషయంలో, 2025లో ఇప్పటి వరకూ 88 కేసుల్లో రూ.5.79 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకోగా, 107 మందిని అరెస్టు చేశారని గత ఏడాదితో పోల్చితే ఇది 59 శాతం అధికం అని ఈ నేరాల నివారణ కోసం ఎన్సీబీతో పాటు ఇతర సంస్థలతో కలిసి రైళ్లలో తనిఖీలు మరింత కఠినతరం చేశారని, డ్రగ్స్ వినియోగం యువత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీస్తోందని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం చేసిన వారికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సైబర్ నేరాలు దేశంలో వేగంగా పెరుగుతున్నాయి. గత ఏడాది సైబర్ కేసులు భారీగా నమోదయ్యాయని, డ్రగ్స్ వినియోగం మారుమూల ప్రాంతాల వరకూ విస్తరించిన విషయం ఆందోళన కలిగిస్తోందని, నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు పోలీసులకు సహకరించాలని, అప్రమత్తంగా ఉండాలని హాజరైన ఉద్యోగులందరికీ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పదమైన ఆన్‌లైన్ లింకులు, కాల్స్ కు స్పందించకూడదని, ఫ్రాడ్ అవుట్‌లను నివారించేందుకు 1930 హెల్ప్‌లైన్ అందుబాటులో ఉందని, ప్రజలందరూ గమనించి, అనుమానాస్పదమైన కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు లేదా సంబంధిత హెల్ప్‌లైన్లకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమము కొత్తగూడెం ఏరియా ఎస్‌ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జిఎంతో పాటు డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, వారి జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లి విల్సన్ మృతికి ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు సంతాపం...

రుద్రంపూర్, నవంబర్ 6 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ట్రాన్స్ఫర్ పై రుద్రంపూర్ డిస్పెన్సరీ నందు విధులు నిర్వహిస్తున్న ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు అల్లి విల్సన్ కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ గురువారం మృతిచెందారు. రుద్రంపూర్ లోని విల్సన్ మృత దేహానికి ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, సీనియర్ నాయకులు కాలం నాగభూషణం, అభిలాష్, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఐ ఎన్టియుసి నాయకులు ఐమన్స్, వై. రవి, ఓం వాసు, ఎస్డి యాకుబుద్దీన్, సిహెచ్ నరేష్, కొలుగు రు శ్రీనివాస, నరసింహారావు, పి ఆర్ సి రెడ్డి, ఖాజా పాషా, వై.ఈశ్వరరావు, జాన్ కెనడి, శివరాం, శ్రీనివాస్, రమేష్, కె.వి రావు, పరశురాం, హరీష్, దుర్గ ప్రసాద్, ఎండి రహీం, ప్రవీణ్, కవిరాజ్, ఐఎన్టియుసి నాయకులతో కలిసి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# 12న జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- హాజరుకానున్న డిప్యుటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క**

**- అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలి**

**- విజయవంతంకోసం విస్తృత ప్రచారం కల్పించండి**

**- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. జిల్లా నలు మూలల నుండి కనీసం 5వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్మేళా నిరుద్యోగల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఓ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని ఎం ఎల్ ఏ చెప్పారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా నేరుగా హాజరై స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కం పెనీలు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు అయ్యే విధంగా టోకెన్ పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖల చేతుల మీదుగా అందిస్తారని చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాబ్మేళాలో జిల్లాలోని 40 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని, అధికారులు ఇందుకు సంబంధించి ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. అనంతరం జాబ్ మేళా ప్రచార పోస్టర్ను విడుదల చేశారు. తహశిల్దార్ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సింగరేణి ఎసీ2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, జాబ్ మేళా కోఆర్డినేటర్ చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ మధు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాపా, గుర్తింపు సంఘం నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, జి వీరస్వామి, తహశిల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలి...

రుద్రంపూర్, నవంబర్ 6 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా లో అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ నందు మెమొరాండం అందచేసిన ఏఐటియుసి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంల్లో బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు మాట్లాడుతూ... సింగరేణిలో పేరుకుపోయిన కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కమిటీల పేరు మీద కాలయాపన చేయవద్దని యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మెడికల్ బోర్డు ఆరు నెలల నుంచి నిర్వహించకపోవడం వలన కార్మికులు అనారోగ్య కారణాల వలన ఉద్యోగం చేయలేక పోవడంతో ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు, సొంత ఇంటి పథకం అమలు చేయాలని, మారుపేర్ల మీద ఉన్న విజిలెన్స్ కేసులు పరిష్కరించి వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని, అలవెన్స్ మీద విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ను కోలిండియాలో మాదిరిగా యాజమాన్యమే భరించాలని కోరారు. అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా 150 మస్టర్ల నర్సులర్ను వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ అయ్యి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగం కల్పించాలని, వీకే



కోల్ మైన్ లో పర్మినెంట్ ఉద్యోగాలతోనే నడిపించాలని, ఈ యొక్క డిమాండ్లను కనుక యాజమాన్యం త్వరగా స్పందించి పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కార్మికులందరూ ఆందోళనలకు సిద్ధంగా ఉండాలని, నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్, సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శులు హుమాయూన్, మధుకృష్ణ, కమల్, ఏం ఆర్ కే ప్రసాద్, సురేందర్, సౌజన్య,సీనియర్ నాయకులు రాజాలపూడి సాంబమూర్తి, బండి వెంకటరమణ,కర్రు రమేష్, మెంగన్ రవి,కోటి,మురళి,గుమ్మడి మురళి,మాచర్ల శ్రీనివాస్, ఓం ప్రకాష్, సుబ్రమణ్యం, వినయ్, లిఖిత్, గావిని నాగరాజు, రాజేష్, సురేష్, సాగర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్నిచర్ ట్రైనింగ్‌కు ఎంపికైన అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్

కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో గురువారం ఎన్ ఎస్ టీ ఐ , ఎఫ్ ఎఫ్ ఎస్ సి , జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మల్టీపర్పస్ అసిస్టెంట్ ఫర్ ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్స్టాలేషన్ శిక్షణకు సంబంధించిన డ్రాయింగ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, ఇంటర్వ్యూ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికల కోసం ఆన్లైన్ లో 69 మంది పేరు నమోదు చేసుకోగా మొత్తం 29 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షల ఫలితాల ఆధారంగా 19 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ అభినందనలు తెలిపారు. ఈ శిక్షణ ఈ నెల 17 నుండి హైదరాబాద్ లో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. శిక్షణకు అవసరమైన ఒక్కో అభ్యర్థికి రూ. 5,000 రిజిస్ట్రేషన్ ఫీజును జిల్లా యంత్రాంగం భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. శిక్షణ కాలమంతా ఉచిత వసతి మరియు భోజన సదుపాయాలు సిఎస్ఆర్ సహకారంతో అందించబడతాయని తెలిపారు. ఈ సందర్భంలో ఏ ఎన్ బి ఎంటర్ప్రైజెస్ అండ్ ఎక్స్పీరియాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు శిక్షణ సమయంలో వసతి, భోజన ఖర్చుల కోసం ఎంపికైన 7 మంది



అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ. 12,500 చొప్పున మొత్తం రూ. 87,500 చెక్కును కలెక్టర్ అందజేశారు. మిగిలిన 12 మంది అభ్యర్థులకు కూడా ఇతర సంస్థల ద్వారా సీ ఎస్ ఆర్ స్పాన్సర్‌షిప్ కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నాయర్ (వైస్ ప్రెసిడెంట్, ఎఫ్ ఎఫ్ ఎస్ సి), ఏ. సంతోష్ మారి (ట్రైనర్, ఎఫ్ ఎఫ్ ఎస్ సి), ఏపీఎం వెంకయ్య, ఏపీఎం ప్రసాద్ రెడ్డి, ఈ డీ ఎం సైదేశ్, దిలీప్, ర్యాంప్ కోఆర్డినేటర్స్, జే ఆర్ పిలు, నందు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ జట్టులో విజయం సాధించిన గమన్ సత్య

కొత్తగూడెం టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి, రాష్ట్ర స్థాయి అండర్ 14 ఫుట్ బాల్ జట్టుకు భద్రాచలం కు చెందిన స్వర్గీయ పాండవుల పెరుమాళ్ళు మాస్టర్ మనవడు పాండవుల గమన్ సత్య ఎంపిక కాబడి, వికారాబాద్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరుపున పాల్గొని విశేష ప్రతిభా పాతవాలు కనబరిచి విజయం సాధించి తృతీయ స్థానంలో నిలిచి భద్రాచలానికి గర్వకారణమయ్యాడు. గమన్ సత్య భద్రావల వాసులకు సుపరిచితులయిన పాండవుల పెరుమాళ్ళు మాస్టర్ మనవడు.. పాండవుల





మాధవరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు. ఈ క్రీడా పోటీల్లో జిల్లాలోని 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక శిబిరంలో క్రీడాకారుడు గమన్ సత్య అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి ఎంపిక కావడం విశేషం. 400 మంది క్రీడాకారులలో 18 మందిని ఫైనల్ జట్టుకు ఎంపిక చేశారు. ఈ 18 మంది జాబితాలో భద్రాచల ప్రాంతవాసులైన ఇద్దరిలో ఒకడు పాండవుల గమన్ ఎంపికవ్వడం విశేషం.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త: కొత్తగూడెం కేంద్రంగా కొత్తగూడెం క్లబ్లో జరిగే ఈనెల 12న (బుధవారం) ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చొరవ సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని, జిల్లా నలు మూలల నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి పిలుపునిచ్చారు.యువత పోస్టర్ లో క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరంగా



మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థిని

**కల్లూరు, నవంబర్ 06, ప్రభాతవార్త:** కల్లూరు లోని గురుకుల కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం ఎంఈసి చదువుతున్న బొద్దు అంబిక జిల్లా నుంచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక జరిగింది. అండర్ 19 వాలీబాల్ రాష్ట్ర పోటీలలో జాతీయస్థాయి వాలీబాల్ జట్టుకి ఎన్నిక కావడం జరిగింది. ఈనెల మధ్యప్రదేశ్లో జరిగే జాతీయస్థాయి



వాలీబాల్ పోటీలలో పదో తారీకు నుండి 16వ తేదీ వరకు జరుగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ తెలిపారు. అంబికా ఐదవ సారి, మూడవ జాతీయస్థాయి పోటీలలో మూడు మెరిట్ సర్టిఫికేట్ పొందడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు పద్మ, మరియు పిడి త్రివేణి కళాశాల సిబ్బంది విద్యార్థినిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు




## కేటీపీఎస్ యాస్ పాండ్‌లో స్థానిక లారీ ఓనర్లకు అవకాశం కల్పించాలి

**- ఏఐటీయూసీ డిమాండ్**


పాల్వంచ రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణం కేటీపీఎస్ యాస్పాండ్ లో స్థానిక లారీ ఓనర్లకు అవకాశం కల్పించాలని పాల్వంచ అల్లూరి సెంటర్లో ఏఐటీయూసీ అనుబంధ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తా రోకో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఏఐటియుసి జిల్లా నాయకులు ఇట్టి వెంకట్రావు, అన్నారావు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబులు మాట్లాడుతూ... మొదటి నుండి కేటీపీఎస్ బూడిద యాస్పాండ్ ను నమ్ముకొని పాల్వంచ లోని 129 మంది ఓనర్లు లారీలు టిప్పర్లు అప్పులు చేసి కొనుక్కొని దశాబ్దాల తరబడి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే కు తోలుతున్నారని గత 4 నెలల క్రితం స్థానికేతరుడు అయినటువంటి పుచ్చకాయల వీరభద్రం అను వ్యక్తి తన రాజకీయ, ధన బలం ఉపయోగించి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే వారితో కుమ్మక్కై కొందరు ప్రజాప్రతినిధులకు తప్పుడు రిపోర్టు ఇచ్చి వారిని కూడా తప్పుదోవ పట్టించికేటీపీఎస్ యాస్ తోలుతున్న స్థానిక 129 మంది ఓనర్ల టిప్పర్ లారీలను ఆపుచేయించి వైరా ఖమ్మం ప్రాంతానికి చెందిన లారీలతో యాస్ ను తరలిస్తున్నాడని దశాబ్దాల తరబడి కేటీపీఎస్ ద్వారా వెలువడే కాలుష్యాన్ని పీల్చి ,బూడిద ప్రభావం పడి వేలాది మంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నా, వందల ఎకరాల భూములు పంటకు నోచుకోక బీడు భూములుగా మారిపోయినా స్థానిక ప్రజలు భరిస్తూ ఉన్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక లారీ ఓనర్లకు అవకాశం కల్పించి., పాత రన్నింగ్ టెండర్లను కొనసాగించాలని. లేనియెడల ఏఐటియుసి అనుబంధ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు వి పద్మజ, ఏఐటియుసి నాయకులు శనిగరపు శ్రీనివాసరావు, లాల్ పాషా, రామాచారి, అల్లి వెంకటేశ్వర్లు, ఇ.రామారావు, చెన్నయ్య,వాంకుడోత్ రవి,కరీం పాషా, సత్యనారాయణ, లారీ ఓనర్స్ కొసిరెడ్డి మధుకర్ రెడ్డి, సీతారాములు, రాంబాబు, శ్రీనివాసరెడ్డి, బాధుల్లాహ్, వేణు, దుర్గా ప్రసాద్, వెంకట్, డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కోసం పట్టణ నాయకుల ప్రచారం...

పాల్వంచ టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ప్రచారం నిర్వహించారు. హైదరాబాద్ ఉపఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపి జూబ్లీహిల్స్ వెంగల్ రావు నగర్ డివిజన్ లో విస్తృతంగా పర్యటించి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్,నాయకులు కట్ట సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ల గంతలు కట్టుకొని నిరసన

ప్రభుత్వ తీరు మారకుంటే బలమైన ఆందోళనలు నిర్వహిస్తాం..

కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్




**నల్గొండ. ప్రభాతవార్త . నవంబర్ 6.** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం ..ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటీ శంకర్. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థులను చదువు కు దూరం చేయడం కోసం కంకణ గట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు ,పారామెడికల్ బీటెక్ ,పీజీ కళాశాల యజమాన్యాలు సమ్మె కళాశాలలో విజిలెన్స్ దాడులు చేస్తున్నారు. తప్ప పేద మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మెంట్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చేతులు రావడంలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రైవేట్ కళాశాలలపై కోపంతో పంతాలకు పట్టింపులకు పోయి ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరపకుండా వారి చర్చలు సఫలం కాకుండా ఉంటే పరీక్షల సమయం దగ్గర పడుతున్న సందర్భంలో విద్యార్థులు సిలబస్ కోల్పోయే ప్రమాదం ఉందని తక్షణమే వారితో చర్చలు జరిపి ప్రభుత్వం ఇస్తానన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సజావుగా కళాశాలలో తెరిచే విధంగా చేయాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో జరిగే డిగ్రీ పరీక్షలు సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులను దృష్టిలో ఉంచుకొని పునరాలోచించేసి స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అందరిని కూడగట్టి బలమైన సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రియాజ్, టిల్లు, శివశంకర్, వరుణ్, సాయి వెంకట్, మహేష్, ఆరీఫ్, పహద్ సందీప్ దీక్షిత్ కోటేష్,వినయ్, తదితరులు పాల్గొన్నారు

# ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్జాతీయ ప్రధాన కార్యదర్శిగా..మాచన రఘునందన్




నల్గొండ .ప్రభాతవార్త. నవంబర్ 6

గురువారం నాడు నల్గొండలో మీడియా సమావేశం మాట్లాడుతూపాత పింఛను పథకం పునరుద్ధరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని.. పాలకులు ఎవరైనా భాగస్వామ్య పింఛను పథకం రద్దు చేసి తీరాల్సిందేననిఆలిండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్)జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్ స్పష్టం చేశారు.గురువారం నాడు ఆయన నల్గొండ లో..మాట్లాడారు.వివిధ రాష్ట్రాల అధ్యక్షుల తో..గురువారం ఉదయం జూమ్ సమావేశం జరిగిందని..ఈ సందర్భంగా దక్షి ణ భారత దేశం ప్రతినిధి గా.. తెలంగాణ నుంచి హాజరైన తనను ఏ ఐ ఎన్ పి ఎస్ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియమిస్తున్నట్టు. ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్ జాతీయ అధ్యక్షులు మంజీత్ సింగ్ స్పష్టం చేసినట్టు రఘునందన్ వివరించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా కోటి మంది కి పైగా ఉద్యోగులు కొత్త పెన్షన్ పథకం లో ఉన్నారని రఘునందన్ స్పష్టం చేశారు.2004 సెప్టెంబర్ 1 నుంచి ఉమ్మడి అంధ్ర ప్రదేశ్ లో భాగస్వామ్య పింఛను పథకం అమలు ప్రారంభం అయ్యిందని,ఉద్యోగం అంటేనే ఒక సామాజిక భద్రత కాగా.. సి పి ఎస్ లో ఉన్న ఉద్యోగి కి అర్థిక భద్రత తో పాటు సామాజిక భద్రత కూడా ఉండదని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు.ప్రమాదవశాత్తు ఎవరైనా సి పి ఎస్ ఉద్యోగి కి అవాంఛనీయ సంఘటన కు గురైతే కనీసం లక్ష రూపాయలు కూడా వారి ఖాతా లో ఉండవని, అటువంటపుడు పెన్షన్ రాని ప్రభుత్వ ఉద్యోగం కన్నా ప్రైవేటు ఉద్యోగమే మిన్న అన్న భావన ను కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారని రఘునందన్ అభిప్రాయపడ్డారు.ఈ నెల 9 న కొత్త ఢిల్లీ లో జరిగే సమావేశానికి హాజరు కావాల్సిందిగా తనను ఆహ్వానించారని "మాచన" తెలిపారు.

# ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :** వానాకాలం ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేందుకు మిల్లర్లు తమకు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని సిద్ధార్థ రైస్ మిల్లును గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుకు చేరిన ధాన్యం లారీల వివరాలలు, తేమశాతం, నాణ్యతను మిల్లు యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో గత పదోరోజుల నుండి ధాన్యం రైస్ మిల్లులకు రాలేదని, ప్రస్తుతం మిల్లులకు ధాన్యం వస్తుందని, వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుబడి చేసుకునేలా రైస్ మిల్లర్లు తమకు సహకరించాలన్నారు. ధాన్యం బస్తాలు నిల్వకు సరిపడా స్థలం, హమాలీలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, మిల్లులకు వచ్చిన



ధాన్యాన్ని తక్షణమే దిగుమతి చేసుకోవాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం దిగుమతిలో ఆలస్యం చేయకుండా మిల్లులో ధాన్యం దిగుమతి చేసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ తదితరులు ఉన్నారు.

# యాచకులకు దుప్పట్ల పంపిణీ



చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయం పరిసరాల్లోని యాచకులకు గురువారం ఆసరా స్వచ్చంధ సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చలికి వణుకుతున్న యాచకులు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతిఒక్కరిలో సేవాభావం పెరగాలని, చలికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు తమవంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న హరికృష్ణను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవకులు భోజరాజు శకుంతల, హైమ, ఎల్లయ్య, రాంబాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాం గోపాల్

మణుగూరు, ప్రభాత వార్త, అక్టోబర్ 06:



సింగరేణి కాలరీ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టీ యూ సీ ) కేంద్ర కమిటీ పిలుపుమేరకు సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మణుగూరు ఏరియాలోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ల వద్ద ఉన్నతాధికారులకు మెమొ రాండం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ మాట్లాడుతూ యాజమాన్యం నిలిపివేసిన మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి, పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ నిర్వహించాలనిమెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలనిసింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకం ను అమలు చేయాలనిఅలవెన్స్ల పై విధించే ఆదాయపన్ను ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలనివీకే కోల్ మైన్ మరియు జెకే ఎక్స్ టెన్షన్ ఓసీ లను పర్మనెంట్ ఉద్యోగులతోనే నడపాలనిమారుపేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, విజిలెన్స్ వారి ద్వారా విచారణ జరిపి పెండింగ్ లో ఉన్న వారికీ ఉద్యోగావకాశం కల్పించాలని డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి మళ్లీ ఉద్యోగావకాశం కల్పించాలనిడిసిప్లినరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలనిదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలని ఓవర్మెన్ పాస్ అయిన సీనియర్ మైనింగ్ సర్దార్లకు డిప్లొమా హోల్డర్లకు ఓవర్మెన్ పదోన్నతి కల్పించాలని పైన పేర్కొన్న, పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 8న జిఎం ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మేనేజ్మెంట్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, గోలి గంగాధర్ రావు, బి.సురేంద్ర రావు సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్ కుమార్, పిట్ సెక్రటరీలు ఆంటోని రవికుమార్, గుం పెనపల్లి శ్రీనివాసరావు, బి రవికుమార్,ఈసం శ్రీనివాసరావు, మెకానికల్ వర్క్స్ మెన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ గారు ,వి.ఆర్ యన్ రెడ్డి, కంది శంకర్, మందా కోటేశ్వరరావు, బ్రహ్మం, సలీమ్ పాషా, బొద్దుకొల్ల సుధాకర్, రంజాన్, సురేష్ , రత్నం,ఉడత శివ, బివిసత్యనారాయణ,నాగభూషణం, నాగుల సతీష్, కళ్యాణంరవి,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన మామిడాల విద్యార్థులు.

తిప్పర్తి నవంబర్ 6 ప్రభాతవార్త

తిప్పర్తి మండలం లోని మామిడాల హై స్కూల్ విద్యార్థులు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హ్యాండ్ బాల్ ఉమ్మడి జిల్లా సెలక్షన్స్ లో 14 సంవత్సరాల బాలికల విభాగంలో జెర్రిపోతుల కీర్తి, బాలుర విభాగంలో బుచ్చాల రాంచరణ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కొమరాజు యాదగిరి తెలిపారు.

# సిఆర్ఎం బృందం సూచనలను సత్వరమే అమలు చేయాలి...

- జిల్లాలో ఆరోగ్య సేవలపై సిఆర్ఎం బృందం సమీక్ష
- ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ
- కలెక్టర్, అధికారులతో సిఆర్ఎం సమీక్ష

**కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:**

సిఆర్ఎం బృందం చేసిన సూచనలను సత్వరమే అమలు చేయాలని, జిల్లా ఆరోగ్య సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సిఆర్ఎం (కామన్ రివ్యూ మిషన్) బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్కిం ద అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు డాక్టర్ గురిందర్ బీర్ సింగ్ మాట్లాడుతూ... జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా మాతా-శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, మరియు వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని బృందం అభిప్రాయపడింది.సిఆర్ఎం బృందం జిల్లాలో ఐదు రోజులపాటు పర్యటించి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి కొత్తగూడెం, ఎం సి హెచ్ రామవరం, ఏరియా ఆసుపత్రి భద్రాచలం, సిహెచ్ సి చర్ల, ఇల్లందు, గుండాల, ఎస్ఎన్‌పురం, సుజాతనగర్, యుపిహెచ్ సి శేఖర్ బంజరా, రామవరం, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లు లచ్చగూడెం, ముత్తాపురం, నమిడిగూడెం, ధన్బాద్, చాతకొండ, తెగడ, దానవాయిపేట తదితర ఆరోగ్య కేంద్రాలు, అలాగే టీ హబ్ కొత్తగూడెం, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ బ్లాక్ కొత్తగూడెం కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవలను



పరిశీలించింది. బృంద సభ్యులు తమ పరిశీలన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. వైద్య సిబ్బందికి తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు, వైద్య సేవల సులభ ప్రాప్యత, మరియు అన్ని స్థాయిల్లో సమన్వయం కలిగి కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఆరోగ్య సిబ్బంది కృషితో జిల్లా ఆరోగ్య వ్యవస్థ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కొత్త ప్రమాణాలు సాధించాలన్నదే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సిఆర్ఎం బృందంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మంగళగిరి డాక్టర్ వెంకట శివారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్నో డాక్టర్ అజయ్ పాండే, అసిస్టెంట్ ప్రొఫెసర్ చండీగఢ్ డాక్టర్ అంకిత కాంకర్య, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనర్ సింగ్ డాకర్, సీనియర్ కన్సల్టెంట్ సభ్యులుగా డాక్టర్ కల్పనా భవానియ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయలక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మధువరన్, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ అంగన్‌వాడీ డిజైన్ ఛాలెంజ్ కార్యక్రమం ప్రారంభం...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపు

**కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికంగా, సురక్షితంగా, పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "మోడల్ అంగన్‌వాడీ డిజైన్ ఛాలెంజ్" కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు, సౌకర్యాలు, భద్రత, సౌందర్యం, ప్రాప్యత మరియు పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదలకు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య కోసం అంగన్‌వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు. డిజైన్ రూపకల్పనకు మొత్తం వ్యయం రూ.12 లక్షల నుండి రూ.20 లక్షల మధ్య (కన్సల్టెన్సీ ఫీజులతో సహా) ఉండాలని సూచించారు. బిల్ట్‌అప్ ఏరియా సుమారు 600 చదరపు అడుగులు ఉండి, ఆట స్థలం, అధ్యయన ప్రాంతం, వంటగది, నిల్వ గది మరియు టాయిలెట్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కలిగి ఉండాలని చెప్పారు. అలాగే ఈ డిజైన్ 30-40 మంది పిల్లలు మరియు 10 మంది పెద్దలు సౌకర్యవంతంగా ఉపయోగించగల విధంగా ఉండాలని సూచించారు. డిజైన్ సమర్పించే ఆర్కిటెక్టులు మరియు కన్సల్టెంట్లు ప్రాజెక్ట్ రూపకల్పనతో పాటు అమలు దశలో సాంకేతిక సహకారం అందించగల సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపికైన ఉత్తమ డిజైన్ జిల్లాలోని ఇతర అంగన్‌వాడీ కేంద్రాలకు నమూనా ప్రాజెక్టుగా ఉపయోగించబడుతుందని తెలిపారు. డిజైన్ ప్రతిపాదనలను 2025 నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించవలసి ఉంటుందని చెప్పారు. సమర్పించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల సాంకేతిక నిపుణులతో కూడిన కమిటీ పరిశీలించనుంది. మూల్యాంకన సమయంలో కార్యాచరణ, ఆవిష్కరణ, స్థానిక పదార్థాల వినియోగం, ఖర్చు సమర్థత, స్థిరత్వం , ప్రతిరూపణ సాధ్యత వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. కమిటీ తీసుకునే నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది. జిల్లాలోని చిన్నారుల అభివృద్ధి, భద్రత, సృజనాత్మక వాతావరణం మరియు విద్యా నాణ్యత పెంపు కోసం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యమైందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్య భావనతో ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు, డిజైన్ నిపుణులు ఈ డిజైన్ ఛాలెంజ్‌లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జిల్లాలో ఆవిష్కరణాత్మక దృక్పథానికి దోహదం చేసి, చిన్నారుల కోసం సురక్షితమైన మరియు స్ఫూర్తిదాయకమైన నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడంలో మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.

# హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో అధునాతన చేతి పునర్నిర్మాణ శస్త్ర చికిత్స

- విజయంతంపై వివరాలు వెల్లడి...

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త:**

హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్లోని ప్లాస్టిక్ , పునర్నిర్మాణ శస్త్రచికిత్స విభాగం, శస్త్రచికిత్స నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించింది. 41 సంవత్సరాల భూక్య లింగమూర్తికి సంక్లిష్టమైన డబుల్‌లెవల్ పోర్ ఆర్మ్ పునర్నిర్మాణాన్ని విజయవంతంగా నిర్వహించింది. అతను పనిలో ఉన్నప్పుడు ఐరన్‌కటింగ్ యంత్రం వలన ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స పొందిన తర్వాత రోగిని యశోద హాస్పిటల్స్ కు తీసుకువచ్చారు. పరీక్షలో, అతనికి లోతైన గాయాలు, చేతి కదలికలు కోల్పోవడం , గాయం చలనం లేకపోవడం వంటివి కనిపించాయి. ప్రాక్సిమల్, డిస్టల్ ముంజేయి రెండింటిలోనూ బహుళ స్నాయువులు, నరాలు, నాళాలను అన్వేపించడానికి, మరమ్మత్తు చేయడానికి వెంటనే శస్త్రచికిత్స చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. డాక్టర్ పి. ప్రకాష్, కన్సల్టెంట్ ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స, నేతృత్వంలో జరిగిన ఈ ప్రక్రియలో అదునాతన పునర్నిర్మాణ పద్ధతులను ఉపయోగించి క్లిష్టమైన నిర్మాణాల మైక్రోసర్జికల్ మరమ్మత్తు జరిగింది. ఈ శస్త్రచికిత్స విజయవంతమైంది. రక్త ప్రసరణ బాగా పునరుద్ధరించబడింది మరియు చేతివేళ్లకు వాస్కులారిటీ (శరీర కణజాలాలకు పోషకాలు మరియు ఆక్సిజన్ ను అందించడం) సంరక్షి ంచబడింది.

బహుళ స్నాయువులు, ధమనులు , నరాలతో కూడిన గాయం యొక్క డబుల్‌లెవల్ స్వభావం కారణంగా ఇది ఒక సవాలుతో కూడిన కేసు. అత్యవసర చికిత్స , ఖచ్చితమైన మైకోసర్జికల్ మరమ్మత్తు పేషెంట్ అవయవాలను కాపాడటంలో మరియు క్రియాత్మక కోలుకోవడంలో కీలక పాత్ర పోపించింది, "అని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ప్లాస్టిక్ రీకన్స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ పి. ప్రకాష్ అన్నారు. శస్త్రచికిత్స తర్వాత, పేషెంట్ స్థిరమైన మెరుగుదల చూపించాడు, స్థిరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యాడు. అతనికి పిజియోథెరపీ, క్రమం తప్పకుండా పాలోఅప్ చేయడాన్ని సూచించారు. సంక్లిష్టమైన గాయం, అవయన గాయాలతో బాధపడుతున్న పేషేంట్లకు ప్రపంచ స్థాయి సంరక్షణను అందిస్తూ,



అదునాతన పునర్నిర్మాణ, మైక్రోసర్జికల్ విదానాలలో యశోద హాస్పిటల్స్ ముందంజలో ఉంది.

- యశోద హాస్పిటల్స్ గురించి

గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్‌లు (సికింద్రాబాద్, సోమాజిగూడ, మలక్ పేట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అదునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికీ చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు, చురుకైన నాయకత్వం , బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది అరుదైన, సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది. యశోద గ్రూప్ మెడిసిన్, సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ, సబ్ స్పెషాలిటీలో అదునాతన రోగనిర్ధారణ , చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం , అధునాతన విదానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.

# మెగా రక్తదాన శిబిర పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ




**కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:**

యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ వారి మెగా రక్తదాన శిబిర పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఈ నెల 9 ఆదివారం న సింగరేణి హై స్కూల్, కొత్తగూడెం యందు జరుగబోయే రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని, సమాజ సేవ చేయుట ఓ ప్యాషన్ గా అలవాటు చేసుకోవాలని, మంచి పనులు చేసే వారికి ఎల్లప్పుడు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఇలాగే సేవలను కొనసాగించాలని ఫౌండేషన్ అధ్యక్షుడు బాలు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్, సభ్యులు రాజేష్, జుబ్బు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడిలో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి



తీర్థప్రసాదములు స్వీకరించినారు. అదేవిదంగా దేవస్థానమునకు చెందిన కొత్త కాంప్లెక్స్ లోని షాపు 1,2,3, 9 లను, పాత కాంప్లెక్స్లోని షాపు నెం 03, 04, భక్తులు సమర్పించిన చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సు హక్కు, పూలు, పూలదండలు అమ్ముకొనుహక్కు ఫోటోలో తీసుకొనుట లీజులు హక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన 3000 చీరలు అమ్మకమునకు సీల్డ్ టెండర్‌కంబహిరంగ వేలం నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు అడుసుమెల్లి సాయిబాబా, చెరుకూరి శేఖర్ బాబు పాల్గొన్నారు.

# తెలంగాణ జనసమితి సభ్యత్వ నమోదు ఈ నెల 12లోపు పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు**

**ఖమ్మం అర్బన్, నవంబర్ 6( ప్రభాతవార్త ):**

తెలంగాణ జనసమితి సభ్యత్వ నమోదు ఈ నెల 12 లోపు పూర్తి చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు అన్నారు. గురువారం అర్బన్ పరిధిలోని ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో క్రియశిలా సభ్యత్వం నమోదు నవంబర్ 12 తేదిగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈ నెల 16 లోపు పూర్తి చేసిన సభ్యత్వ రుసుము పూర్తి అయినా సభ్యత్వలు అప్పగించాలి అని అన్నారు. ఈనెల 24 నుండి సభ్యత్వాలు పూర్తియినా మండలాల్లో పూర్తి స్థాయి మండల కమిటీ లు వేసుకొని డిసెంబర్ 9న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో జిల్లా నూతన కమిటీ ని ఏర్పాటు చేసుకుంటా మని



విజ్ఞప్తి చేస్తున్నమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డాక్టర్ సయ్యద్ అజీమ్ గడ్డం వెంకట రెడ్డి బట్టు రాజేందర్ బెల్లంకొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.




# సైబర్ నేరాలపై అవగాహన

**ఖమ్మం అర్బన్, నవంబర్ 6 (ప్రభాతవార్త ):**

ఖమ్మం నగరంలో పెరుగుతున్న సైబర్ నిరాహారపై అర్బన్ పోలీస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారంపోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ పరిధిలోని డైట్ కాలేజ్ విద్యార్థులకు ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర సైబర్ నేరాలపై స్థానిక ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈకేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని,బలమైన




పాస్‌వర్డ్‌లను తరచుగా మార్చాలన్నారు. నేరం జరిగిన గంటలోపు 1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్‌క్రైమ్. గవర్నమెంట్. ఇన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను అధిగమించాలి...

**- డాక్టర్ ఘట్టినేని సురేష్ న్యూరాలజిస్ట్**

**ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 6(ప్రభాతవార్త):**



దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను అధిగమించాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్.ఘట్టినేని సురేష్ అన్నారు. గురువారం నెహ్రూ నగర్ లోని స్తంభాద్రి హాస్పిటల్ లో విశ్రాంత పోలీసు అధికారులకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో నాడీ వ్యవస్థ సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ శిబిరములో ప్రముఖ నాడీ వ్యవస్థ వైద్య నిపుణులు డాక్టర్ ఘట్టినేని సురేష్ ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్యం అందించినారు.ఈ సందర్భంగా డాక్టర్ ఘట్టినేని సురేష్ మాట్లాడుతూ... నరాల ఆరోగ్యానికి విటమిన్లు ఖనిజాలు,యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, శారీరక శ్రమ నరాలకు రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది కనుక ఈత, నడక వంటి తక్కువ ప్రభావ వ్యాయామాలు చేయాలని, ఆల్కహాల్ సేవనాన్ని తగ్గించాలని పొగ త్రాగకుండా ఉండాలని, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలని, శారీరక గాయాల నుండి ఎవరికి వారు రక్షి ంచుకోవాలని మరియు నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలని విశ్రాంత పోలీసు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు సూచించినారు. ఈ శిబిరంలో వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు విశ్రాంత ఎస్పై లావుడియా రాములు నాయక్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ మరియు ఇతర సభ్యులు డాక్టర్ సేవలను ఎంతో కొనియాడి పుష్పగుచ్చము అందించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్స్పెక్టర్ జి బాబురావు, ఎస్సైలు పుల్లయ్య, లాల్ బహదూర్, వి పూర్ణచంద్రరావు, మహబూబ్ అలీ, వై భోగేశ్వరరావు, సుబ్బారావు, అజీజ్, ముస్తఫా, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్‌పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన

**- టౌన్ ఏసీపీ**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సెమినార్



కార్యక్రమానికి హజరైన ఏసీపీ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు.ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు




పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు. చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యను అభ్యసించాలని, అత్యుత్సా హానికిపోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గోన్నారు.

# పోష్, ఫోస్కో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**- పోష్ చట్టం, ఫోస్కో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్**

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 6:**

పోష్ చట్టం2013, ఫోస్కో చట్టం2012 చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్ లకు పోష్ చట్టం 2013, ఫోస్కో చట్టం 2012 చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ఉద్యోగ స్థలాల్లో మహిళలు రక్షణ కలిగి ఉండేందుకు ఖిపోష్ చట్టంఖి రూపొందించబడిందని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఫిర్యాదు చేసేందుకు అంతర్గత కమిటీలు, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.లైంగిక వేధింపుల సంఘటన జరిగిన 90 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని, చర్యల్లో నిరక్ష్యం వహిస్తే సంస్థలకు జరిమానా విధించబడుతుందని వివరించారు.పిల్లలు




లైంగిక వేధింపులకు గురి కాకుండా రక్షి ంచేందుకు ఖిపోస్కో చట్టంఖి రూపొందించా రని, దీని క్రింద పిల్లలపై లైంగిక వేధింపులు, దాడి, పోర్నోగ్రఫీ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉండడం, బాధిత పిల్లలకు వైద్య, మానసిక, విద్యా సహాయం అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, జిసిడిఓ తులసి, ఏపీవో శ్రీనివాస్, బాలల సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ సమీన్, జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# భరతనాట్యంలో శ్రీ వైదికకు ప్రథమ బహుమతి

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 6 ప్రభాతవార్త:**



శ్రీ శివసాయి కూచిపూడి నృత్య కళాక్షేత్రం , రాజమహేంద్రవరం వారు తృతీయ వార్షికోత్సవం 2026 సందర్భంగా రాజమండ్రి లో నిర్వహించిన భరతనాట్యం పోటీలో జూనియర్ విభాగంలో ఖమ్మంనకు చెందిన " కైరాలి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ" విద్యార్థిని కుమారి శ్రీ వైదిక తండ్రి జానపాటి సత్యనారాయణ అత్యుత్తమ ప్రదర్శనకుగాను ప్రథమ బహుమతిని సాధించి ఖమ్మం ప్రజల అభిమానాన్ని పొందడం జరిగినది. ఈ విద్యార్థినికి కైరాలి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ" మాస్టర్ అశోక్ కుమార్ భరతనాట్యంలో శిక్షణను ఇవ్వడం జరిగింది.

# కరుణించరా ...మహాప్రభో

- ఎన్నిసార్లు చెప్పినా అదే(అథో)గతి
- ప్రయాణికుల ప్రాణాలు గాలిలో దీపాలు
- ప్రాణాలు పోయిందాకా పట్టించుకోరా
- అశ్వాపురం ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్





**అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 06:** అశ్వాపురం మండల కేంద్రంలో అధికారుల నిరక్ష్యంతో రోడ్డు విస్తరణ పనులు ఆగాయని,ప్రజల ప్రాణాలు పోయిందాకా అధికారులు పట్టించుకోరా అని అధికారులకు పత్రికాముఖంగా ప్రశ్నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అప్పటి పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మండల కేంద్రంలో ప్రధాన రహదారికి రెండు వైపులా డ్రైనేజీ మరియు నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ సెంట్రల్ లైటింగ్ కోసం నాలుగు కోట్ల రూపాయలను ప్రభుత్వం నుంచి మంజూరు చేపించినారని, బిఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణం పూర్తయినదని, కానీ నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు సదరు గుత్తేదారు చేపట్టగా ఇంతవరకు దాదాపు రెండు సంవత్సరాల కాలంగా పూర్తి చేయలేదన్నారు. రోడ్డు విస్తరణ కోసం తవ్వి పనులు మరిచారని, ఇలా తవ్వి వదిలేసిన రోడ్డుపై వాహనాలు ప్రయాణిస్తున్నప్పుడు వచ్చిన దుమ్మూ ధూళి తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఉదయం ,సాయంత్రం పూట నిర్వహించే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వద్ద దుమ్ము ధూళితో నిండిపోతుందని,ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దుమ్ము పడటంతో ప్రజలు కూడా అనారోగ్యాలకు గురవుతున్నారని,ఇటీవల వర్షాకాలంలోనే వర్షాలకు రహదారి మొత్తం గుంతల మాయమైపోయి,సైడ్ ఎడ్జ్ ల దగ్గర ఉన్న మట్టి మొత్తం కొట్టుకుపోయి వాహనాలు ప్రమాదాలకు గురై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని.ఈ ప్రమాదాల వల్ల కొంతమంది ఆర్థికంగా లక్షల రూపాయల నష్టపోయిన సందర్భం కూడా కలదని,ఇంత జరుగుతున్నా ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినా కనీసం పట్టింపు లేదన్నారు.అధికారులు కూడా ఈ రోడ్డు వెంబడే వారి కార్యాలయం ఉండి వారికి కూడా ప్రజల ఇబ్బందులు కళ్లకు కనపడుతున్నా కానీ కనీస పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్లతో పని చేయించలేక నిరక్ష్య ధోరణితో ఉన్నారని,గత వాన కాలంలో కరుణించండి మహాప్రభో అని పలుమార్లు విన్నవిస్తే వర్షాకాలం పూర్తికాగానే పనులు చేస్తామని తెలిపారని,కానీ ఇప్పటికీ కూడా నిర్మాణం మొదలు పెట్టట్లేదని.వీరి నిరక్ష్యం వలన ప్రజల ప్రాణాలు గాలిలో దీపాలుగా మారాయని,ప్రజల ప్రాణాలు పోయిందాకా కూడా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.తక్షణమే అధికారులు సదరు గుత్తేదారు ద్వారా నిర్మాణం చేపట్టకపోతే ప్రజలు వ్యాపారస్తులతో కలిసి అశ్వాపురం ప్రధాన రహదారి దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.

## అధికారుల వీడియో కాన్ఫరెన్స్

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 06:** మణుగూరు ఎంపీడీఓ కార్యాలయం నుండి డీఈవో ,సీఈవో కె. నాగలక్ష్మి గురువారం మధ్యాహ్నం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంపిడివోలు, ఎంపీవోలు, ఎంఇఒలు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఎన్ఆర్ జీఎస్ సిబ్బంది పాల్గొనే విధంగా ఒక సమగ్ర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారులు వివిధ విద్య, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా పలు అంశాలపై విస్తృత చర్చ జరిగింది. స్పెషల్ కాంపెయిన్ 5.0 అమలు. అమ్మకు అక్షరమాల (ఉల్లాస్) కార్యక్రమం. పీఎం పోషన్ ప్రోగ్రామ్ అప్డేట్, ఎం ఈ ఓ , కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల విసిటింగ్ రిపోర్టులు, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు వ్యవస్థ అమలు స్థితి, ఎన్ఆర్ జీ ఎస్ సోషల్ ఆడిట్ పారా సమీక్ష, ఈకేవైసీ పూర్తి చేయడం ఇతర ఎన్ అర్ ఈ జీ ఎస్ అంశాల పై సమీక్ష నిర్వహించారు.

## క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన మండల అధ్యక్షులు గోడిశాల



**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 06:** మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 8 9 10 న జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల క్రీడా ప్రాంగణాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం గురువారం పరిశీలించారు.క్రీడ పోటీల ఏర్పాట్లలో భాగంగా క్రీడా కారులకు అతిథులకు వీక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకుంటున్న చర్యల గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అండర్ 17 కబడ్డీ పోటీలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేసి ఈ ప్రాంతనికి మంచి పేరు తెచ్చేలా అందరూ సమన్వయంతో పనిచేసి క్రీడ పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంబతీని శీను,కొండేరు సంపత్, కోడెం రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఈనెల 10న ప్రభుత్వ ఐటిఐలో నేషనల్ అప్రెంటిస్ మేళా....

- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి.రవి



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 06:** ఈనెల 10న మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటిఐ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అప్రెంటిస్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం హైదరాబాదులోని వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు వచ్చి ఐటిఐ పూర్తి చేసిన వారికి అప్రెంటిస్ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అయితే పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఈ అప్రెంటిస్ మేలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయితే పూర్తి చేసిన అన్ని ట్రేడ్ల అభ్యర్థులు ఈ అప్రెంటిస్ మేలకు హాజరు కావాలన్నారు.పూర్తి వివరాల కోసం 9989637594 కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- మణుగూరు ఎస్సై శ్రావణ్ కుమార్



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 06:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మణుగూరు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. నేటి యువత డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ విషయంలోనూ యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. బెట్టింగుల వంటి యాప్లకు దూరంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు ఓటిపిలు చెప్పకుండా ఉండాలన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వలన ప్రజలకు మేలుతో పాటు కీడు కూడా కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అటువంటి వాటికి యువత దూరంగా ఉంటూ ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. అదేవిధంగా మహిళలపై జరిగే అత్యాచారాల వంటివి పర్యవేక్షించడానికి షీ టీం బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా షీ టీం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. యువత చదువు పట్ల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో. ఐటిఐ సిబ్బంది జివి కృష్ణారావు ఎం శ్రీనివాసరావు ఏ నరసయ్య వేణుగోపాల్ నాయుడు ఏఎస్ఐ శాంతి కానిస్టేబుల్ ప్రసాద్ లతోపాటు ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం

- ముగిసిన ఏఐఎస్ఎఫ్ మహాసభలు
- నూతన కమిటీ ఎన్నిక

**అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 06:**



అశ్వాపురం మండలం నందు ఏఐఎస్ఎఫ్ మండల మహాసభ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం పై విద్యార్థుల్ని యువకుల్ని ఐక్యం చేస్తూ 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ లోని లక్నో మహానగరంలో నీ బెనారస్ విశ్వవిద్యాలయంలో పొత్తి ల్లాలో పిడికిలి బిగించి దేశ స్వతంత్రం కోసం పోరాడిన సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అని, నేటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు మీద విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం పోరాడుతుందన్నారు.అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమానికి ఒక చరిత్ర ఉందని చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదం తో విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ శాస్త్రీయ విధ్య విధానం కోసం మొట్టమొదటిగా ఈ దేశంలో కొట్లాడింది ఏఐఎస్ఎఫ్ అని ,విద్యా వ్యాపారీకరణకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యం కావాలని అందుకోసం ఈ యొక్క ఏఐఎస్ఎఫ్ మండల మహాసభల దోహదపడాలని విద్యారంగ సమస్యల మీద కళాశాలల సమస్యల మీద విద్యార్థులు చైతన్యవంతంగా సమస్యల పరిష్కారం పట్ల ముందుండి పోరాడాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో పనిచేయటం మంచి నైతిక విలువలలు కలిగిన నాయకులుగా తయారవ్వడమేనని అన్నారు ఈ మహాసభ ద్వారా ఎన్నికైన నూతన అశ్వాపురం మండల సమితి మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యారంగ సమస్యల పట్ల ఉద్యమాలకు సిద్ధం కావాలని రాష్ట్రంలో దేశంలో జరుగుతున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాల మీద ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి, నాగేంద్రబాబు ఈనపల్లి సిద్ధార్థ, పడిదల నిఖిల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన కందుల

**అశ్వాపురం,ప్రభాతవార్త నవంబర్ 06:** అశ్వాపురం మండలం జగ్గారం గ్రామపంచాయతీలో అశ్వాపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్ల రాజేష్ నూతనంగా ఏర్పాటు చేసిన విహార్ వరుణ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందులు కృష్ణార్జునరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు వెన్నా అశోక్ ,జగ్గారం మాజీ సర్పంచ్ సున్నం రాంబాబు, మామిళ్ళ రాము,లంకెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో వైద్య శిబిరాలు

**టేకులపల్లి, నవంబర్ 6, (ప్రభాతవార్త):**

సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆదేశానుసారం టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలలో వైద్య శిబిరాలు, ఆరోగ్య సమావేశాలు, ఆదికర్మ యోగి గ్రామసభలు గురువారం నిర్వహించారు. ఈ శిబిరాలలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. టేకులపల్లి లోని కస్తూరిబా గాంధీ బిసి బాలుర హాస్టల్లో జరిగిన వైద్య శిబిరంలో వైద్యాధికారి పాల్గొని పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి తగు చికిత్సను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిల్లలతో మాట్లాడుతూ చలికాలంలో చర్మ, శ్వాస సంబంధిత వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తాయని పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. బొమ్మనపల్లి, కుంటల్ల, సులానగర్, సంపత్ నగర్, దుబ్బ తండా కొత్త తండా, చింతోనిచలక తండా, బోడు, కోయగూడెం, గంగారం, టేకులపల్లి గ్రామాలలో వైద్య



శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సలహాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుజ్జ విజయ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హరిక, ధరణి, శైలజ, ఇంద్రజ, అమూల్య, ఏఎన్ఎంలు మానస, కమల, రమా, కుమారి, కళావతి, వీరభద్రమ్మ, సులోచన, స్వప్న, వెంకటరమణ, అరుణకుమారి, సుజాత, లక్ష్మీ బాయి, చంద్రకళ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లందు పట్టణవాసులకు కోతుల బెడద నుంచి ఉపశమనం

**- తొలి రోజే 200 కోతులు పట్టివేత**

**ఇల్లందుటౌన్, నవంబర్ 6 , (ప్రభాతవార్త):** ఎన్నో రోజులుగా కోతుల ఉపద్రవంతో ఇబ్బంది పడుతున్న ఇల్లందు పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులు గుడ్ న్యూస్ ఇచ్చారు. తొలి రోజు ఆపరేషన్‌లోనే 200 కోతులను బంధించి, వాటిని అటవీ ప్రాంతాల్లో విడుదల చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ప్రకటించారు. ఈ చర్యతో పట్టణంలో కోతుల దాడులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.ఇల్లందు మున్సిపల్ పరిధిలోని జెకె కాలనీ, ఆర్ ఎన్ ఆర్ కాలనీల్లో కోతుల పట్టివేత ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతాల్లో కోతులు ప్రజలపై దాడులు చేస్తూ, అనేక మందిని గాయపరుస్తున్నాయి. ముఖ్యంగా జెకె కాలనీలో ఈ సమస్య తీవ్రంగా ఉండటంతో, స్థానికులు



భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ బృందం ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది.బంధించిన కోతులను సురక్షితంగా బోనులో ఉంచి, అటవీ శాఖ సహకారంతో సమీప అడవుల్లో విడుదల చేస్తాం. ఈ చర్యతో పట్టణంలో కోతుల ఉపద్రవం నుంచి ప్రజలు విముక్తి పొందుతారు. అని కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను కొనసాగిస్తూ, మరిన్ని కోతులను పట్టి వేసేందుకు బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

## విప్లవోద్యంలో అసువులు బాసిన అమరుల ఆశయాలు సాధిద్దాం

**ఇల్లందు రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త :**

భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం విప్లవోద్యంలో అసువులు బాసిన అమరులకు మరణం లేదని వారు ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించి ఉంటారని, వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడె మొక్రసీ నాయకులు పోడుగు నరసింహారావు, మోడెం వెంకన్న, మోతీలాల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోలారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ సభ్యుడు రామచంద్రయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికీ సమాన అవకాశాలు ఉండే నూతన సమాజ నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారన్నారు. పాలక ప్రభుత్వాలు ఎన్కౌంటర్ పేరుతో హత్యలకు



పాల్పడుతున్నారన్నారు.కామ్రేడ్ పులుసు వెంకన్నను అతివాద మావోయిస్టు పార్టీలు హత్య చేసిందని, కాచనపల్లిలో కోటన్న, సుశీల, చింత లక్ష్మి , పరుశురాములు, రోల్ల గడ్డలో లింగన్న మురళిలు పీడిత ప్రజల కోసం తమ ప్రాణాలని అర్పించారన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో ఉద్యమాలని ఆపలేరన్నారు. వీరన్న అధ్యక్షతన జరిగిన సభ, కార్యక్రమంలో నాయకులు సీతారాములు, పోలారం మాజీ సర్పంచ్ సరోజ, మంగ్యా, హార్య, బిక్ష, రమేష్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- హమాలీ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి**

**ఇల్లందు రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త :**

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఇల్లందు మండల పరిధిలోని పోలారంలో నిర్వహించిన కొమరారం,రొంపేడు ఏరియా స్థాయి హమాలీల జనరల్ బాడి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..ప్రజలకు అవసరమైన అన్ని రకాల వస్తువులను, నిత్యవసర సరుకులను ఎగుమతి,దిగుమతి చేస్తున్నటువంటి హమాలీల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని విమర్శించారు.50 సంవత్సరాల వయసు దాటిన హమాలీలు అనేక రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చాలీచాలని వేతనాలతో కుటుంబాలు దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.50 సంవత్సరాల వయసు దాటిన హమాలీలకు నెలకు 6వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని,గుర్తింపు కార్డులు,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇల్లు లేని ప్రతి హమాలీ కార్మికుని కుటుంబానికి పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు.తెలంగాణ హమాలి మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిన్నెర పగడయ్య,బొర్ర బిక్షం, హమాలీ ముఠాల నాయకులు దానసరి భాస్కర్,బి. మోహిలాల్,నాలి సురేష్,ఇర్ప నరేష్,టి. హరికృష్ణ,కిన్నెర సురేష్,గొగ్గెల మల్లేశం, యు.వేణు,ఇ.రవి, పందిర్లపల్లి శ్రీను, సైదులు, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ప్రాక్టీషనర్స్ చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేస్తే చర్యలు

**- మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్**

**ఇల్లందు, నవంబర్,6 ప్రభాతవార్త :**

మున్సిపల్ పరిధిలోగల ఆర్.ఎం.పి పి.ఎం.పి ప్రైవేట్ ప్రాక్టీషనర్సు హాస్పిటల్ లలో చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రైవేట్ ప్రాక్టీషనర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయో వ్యర్థాల నిర్వహణలో ప్రైవేట్ ఆస్పత్రులు కనీస నిబంధనలు పాటించడం లేదన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వ్యర్థాల సేకరణ, తరలింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాడిపడేసిన సిరంజీలు, కలుషితమైన కాటన్ స్వాబ్ లు వంటివి సాధారణ చెత్తలో కలుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగేలా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతి వారం




వారం ఏజెన్సీ బయో మెడికల్ వాహనంలో మీ యొక్క చెత్తను అందించాలని, ఈ వ్యర్థాలను మూడు రకాల కవర్లలో సేకరించబడతాయి అన్నారు. అందుకుగాను ప్రతినెల 1000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా అతిక్రమించి ఓపెన్ వాహనంలో చెత్తను తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఐ శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ అధికారి అతహార్, మున్సిపల్ సిబ్బంది, ప్రైవేట్ ప్రాక్టీషనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఎమ్మెల్సీ మల్లన్న ఎటువైపు

**ఇల్లందు అర్బన్ నవంబర్ 6 ప్రభాతవార్త:**



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బి సి అభ్యర్థి వైపా,అగ్ర కులాల వైపా.ఎందుకు నవీన్ యాదవ్ కు సపోర్ట్ చేయడం లేదని బీసీ సంఘ నాయకుడు గోచికొండ సత్యనారాయణ ప్రశ్నించారు. గురువారం ఆయన విలువలు చేసిన ప్రకటనలో తెలంగాణ రాష్ట్రంలో బై ఎలక్షన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఈ నెల 11న ఎలక్షన్ జరుగుతున్న సంగతి అందరికీ తెలుసు,ఇందులో ఒక బీసీ కులానికి సంభందించిన నవీన్ యాదవ్ నిలబడ్డారు. బిసి కులాల కు చెందిన వారు సగానికి పైగా ఉన్నారు.వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీసీ వారు ఎందుకు గెలిపించడానికి ముందుకు రావడం లేదు.తీన్మార్ మల్లన్న బీసీ పార్టీ పెట్టిండు.మరి ఆయన ఎందుకు నవీన్ యాదవ్ కు సపోర్ట్ ఇవ్వడం లేదు.ఇతను కేవలం మాటలేనా,చేతలు లేవా తీన్మార్ మల్లి? .కానీ 18 .10.25 న బి సి లకు 42 రిజర్వేషన్ లు అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున రాష్ట్ర బంధు నిర్వహించారు.దీనికి అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీ,తెరాస ,టీడీపీ,తమ మద్దతు ఇచ్చారు. కృష్ణయ్య బీజేపీ రాజ్యసభ సభ్యులు కూడా దీనికి ముందు నడిచాడు .ఇప్పుడు జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ పార్టీ వారు ఒక బీసీ కుల నికి సంభందించిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీ రెడ్డి కులానికి ఇచ్చారు,బీజేపీ కూడా అగ్ర కులానికి కి టికెట్ ఇచ్చారు.ఇల్లందు లో బంధు కు టిఆర్ఎస్ టిడిపి కాంగ్రెస్, సిపిఐ సిపిఎం, పార్టీ లు మద్దతు ఇచ్చారు.మరి ఒక బీసీ కులానికి సంభందించిన నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఈ రాజకీయ పార్టీల లో ఉన్న బీసీ నాయకుల వారు ఎందుకు గెలిపించడానికి ముందుకు రావడం లేదు. కృష్ణయ్య మాటలే కానీ చేతలలో లేదా. బీసీ కుల నాయకులు ఏపార్టీ టికెట్ ఇచ్చిన వారిని మనం గెలిపించుకోవాలని చెప్పిన బీసీ నాయకులు ఏడ పోయినారు.రాజకీయ పార్టీల లో ఉన్న బీసీ నాయకులు నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుకుంటున్నాను.ఈ సమావేశం లో సింగు నాగేశ్వర్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్,రాజేందర్ ప్రధాన కార్యదర్శి,బి. సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్,భాస్కర్ ట్రెషరర్,కొండూరు సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ,కోడి రాజేందర్ సెక్రటరీ , ప్రతాప్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ధ్యానం మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తుంది



**ఇల్లందు అర్బన్, నవంబర్ 6, (ప్రభాతవార్త):**

ఇల్లందు ఎం.వి.టి.సీ నందు రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో మెడిటేషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇల్లందు ఏరియా జి.యం వి. కృష్ణయ్య సలహా మేరకు యం.వి.టి.సి నందు హార్ట్‌ఫుల్ ధ్యాన కేంద్రం, రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఈరోజు మెడిటేషన్ కార్యక్రమం యం.వి.టి.సి లో ట్రైనింగ్ పొందుతున్న ఉద్యోగులు కాంట్రాక్టు సెక్యూరిటీ ఉద్యోగులకు ఈ మెడిటేషన్ కార్యక్రమం నిర్వహించారు.

## మండలంలో ఎటిఎ సభ్యత్వ నమోదు కార్యక్రమం

<u>*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త:*</u>
మండలంలో గురువారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతారం ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఏటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ



ఉపాధ్యాయల సర్వీస్ పరమైన అంశాలను తెలుసుకుంటూ, ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల కొరకు "ప్రత్యేక చట్టాన్ని" తీసుకురావాలన్నారు. గత జీవో ఎంఎస్ నెంబర్ 3 ప్రకారంగా పొందిన లోకల్ బాడీ ఉద్యోగులలో రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే 22 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ పొందలేదని, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 610 మండలాల్లో కేవలం ఏజెన్సీ ప్రాంతం 50 మండలాల్లో మాత్రమే ఉందని, ఈ చిన్న ఏరియాలో సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ 50!! రిజర్వేషన్ మించలేదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మరొక జీవో ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాందాస్, కొర్స చిట్టిబాబు, పద్దం రాము, జారే నాగరాజు, తాటి శ్రీనివాసరావ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి

<u>*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త:*</u>
బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపు మేరకు నేడు అనగా శుక్రవారం అశ్వారావుపేట క్యాంప్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు సత్యవరపు సంపూర్ణ తెలిపారు. నరకానికి కేరాఫ్ అడ్రస్‌లుగా మారిన రోడ్లపై కాంగ్రెస్ ప్రభుత్వంకు సిగ్గువచ్చేలా సెల్ఫీల ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించినా మంత్రులకు గాని, ఎమ్మెల్యేలకు గాని చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించతలపెట్టిన స్థానిక ఎమ్మెల్యే కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పంటల నష్టం అంచనాలు వేయడంలో అధికారులు నిరక్ష్యం

**తుఫాన్ తో దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్!!**

<u>*నేలకొండపల్లి, నవంబర్ 6ప్రభాతవార్త:*</u>
మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను సర్వే చేయడంలో వ్యవసాయ అధికారులు తీవ్ర నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అనాసాగరం గ్రామంలో కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు సాగు చేసిన వరి పొలం గత వారం రోజుల క్రితం తుఫాను ప్రభావంతో నేలవాలి మొక్కలు రావడాన్ని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ తో దెబ్బతిన్న వరి పంటను గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేసిన రైతుల పట్ల అధికారులు నిరక్ష ్యం వహించడం ఎంతవరకు సమంజసంమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫాన్ ప్రభావంతో మండలం లోని అనేక గ్రామాలలో పంట చేతికొచ్చే సమయంలో వరి పొలాలు నేలవాలి వారం రోజులు గడిచి మొక్కలు వస్తున్న అధికారులకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు తుఫాన్ తాకిడితో దెబ్బతిన్న పంటలను అధికారులు సర్వే చేసి పంట నష్టం అంచనాలు వేయాలని ప్రభుత్వం చెబుతున్న సంబంధిత వ్యవసాయ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన చెందారు. అదేమని అడిగితే మన మండలంలో పంటలు ఎక్కడ దెబ్బతిన్నాయంటూ వ్యవసాయ అధికారులు ఎదురు ప్రశ్నిస్తూ రైతుల పట్ల చులకన భావాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన వాపోయారు. మండలంలోని అనాసాగరం గ్రామానికి చెందిన కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు తాను సాగు చేసిన 14 ఎకరాలలో సుమారు 5 ఎకరాలు నేలవాలి పూర్తిగా దెబ్బ తినడంతో పాటు మిగిలిన పొలం పాక్షి కంగా దెబ్బతిన్న విషయం వ్యవసాయ అధికారులకు ఎంద ుకు కనిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాలను సైతం అధికారులు లెక్కచేయకుండా రైతులను అవమానించేలా మాట్లాడడం సరైనది కాదన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించకుంటే రైతుల బాధలు, పొలాల పరిస్థితి ఎలా తెలుస్తుందన్నారు. మండలంలోని అనేక గ్రామాలలో తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయి రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి తుఫాను ప్రభావంతో నష్టపోయిన పొలాలను సర్వే చేసి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




లేనియెడల రైతులను సమీకరించి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు చేపడతామని ఆయన హెచ్చరించారు. రైతుల పొలాలను సందర్శించిన వారిలో కౌలు రైతు ఎడ్ల తిరుపతిరావు, రైతులు దండా శివ, సిరికొండ సూరయ్య, జిల్లపల్లి యుగంధర్, బండి జంగంపాల్గొన్నారు.

## భూ యాజమానికి తెలియకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు

**భూసారం కోల్పోయి,బావి వలే మారిన వ్యవసాయ భూమిచర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కి ఫిర్యాదు**

<u>*తిరుమలాయపాలెం, నవంబర్ 06(ప్రభాత వార్త)*</u>
వారసత్వంగా వచ్చిన పట్టా భూమిలో తమకు తెలియకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన రామసాని ఎల్లయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత భూ యాజమాని మిట్టకోలు శ్రీను గురువారం డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ కి ఫిర్యాదు చేశారు.బాధితుని కథనం ప్రకారం తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన మిట్టకోలు శ్రీను పేరున సర్వే నెంబర్ 110/9 లో వ్యవసాయ భూమి ఉంది.ఈ భూమిలో అదే గ్రామానికి చెందిన రామసాని ఎల్లయ్య అనే వ్యక్తి గత అక్టోబర్ నెల 27 న ఎలాంటి అనుమతి లేకుండానే తన సొంత జేసిబితో సాయంతో సుమారుగా వంద ట్రక్కులకు పైగా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపినట్లు తెలిపారు.తవ్వకాలు జరిపిన భూమిలో పెద్ద బావి వలే గుంత ఏర్పడటంతో సాగుకు ఉపయుక్తంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బతుకు తెరువు కోసం పట్టణానికి వెళ్తే,తమకి తెలియకుండా అక్రమంగా మట్టిని తవ్వి బచ్చోడు,బచ్చోడు తండా,హస్నాబాద్ గ్రామాలకి రవాణా చేసి ఒక్కో ట్రక్కుకి 700 రూపాయలకి పైగా విక్రయించినట్లుగా ఆరోపించారు.అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం తెలుసుకున్న తమ తల్లి ఇదేంటని ఎల్లయ్యని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.పూర్తి వివరాలు పరిశీలించి,విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహశీల్దార్ తెలిపారు.!!!!! అక్రమంగా చెరువు మట్టి తవ్వకాల్లో ఆయనే టాప్ !!!!!పట్టా భూమి,ప్రభుత్వ భూమి,చెరువు,శిఖం అనే తేడా లేకుండా సదరు వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా మట్టి మాఫియాగా ఏర్పడి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి లక్షల రూపాయలు సొమ్ముచేసుకున్నాడనే ఆరోపణలు గ్రామంలో వినవస్తున్నాయి.పలుమార్లు సమాచారం తెలుసుకుని సంబంధిత అధికారులు వెళ్లే లోపు మట్టి తవ్వకాలు నిలిపివేసి అక్కడి నుంచి పరారయ్యేవాడిని స్థానికులు చెబుతున్నారు.భవిష్యత్ లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మట్టి మాఫియా నిర్వాహకుడి ఆగడాలకు అడ్డుకట్ట వేసి, జేసిబిని సీజ్ చేయాలని బాధిత రైతులు, యాజమానులు కోరుతున్నారు.








## ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

<u>*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :*</u>
కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ నిర్వహణ ద్వారా గిరిజన ప్రాంతాలలో ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం నేరుగా ఆయా గ్రామ పంచాయతీలకు అభివృద్ధి పథకాలు అందించడం కోసం ఆది కర్మయోగి అభియన్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని జగ్గారం



గ్రామ పంచాయతి కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆదికర్మ యోగి అభియాన్ కమిటీ ప్రోగ్రాం అధికారి గ్రామసభలో మాట్లాడుతూ ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆదివాసీలకు పశుసంపదని పెంచుతూ,నివాస గృహాలు, చెక్ డ్యాములు, దేవాలయ నిర్మాణాలు, కమ్యూనిటీ భవనాలు, సోలార్ బోర్లు, రోడ్లు, వృత్తి విద్య సెంటర్ల ఏర్పాటు చేయడం గేదెలు, కోళ్ల పెంపకం వంటి అనేక రకమైన ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అవకాశాల కోసం గ్రామ సభలో తీర్మానం చేసిన వాటిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆది కర్మయోగి అభియాన్ కమిటీ సభ్యులు, ఫారెస్ట్ బీట్ అధికారి అవినాష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం లక్షి ్మ, గ్రామ పెద్దలు కారం శ్రీరాములు, మడివి బాలరాజు, వంక జానకి రాముడు, మడకం సురేష్, కారం వసంతరావు, బాబురావు, అంగన్ వాడి,ఆశా వర్కర్లు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

<u>*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త:*</u>
నేడు అనగా శుక్రవారం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎడిఇ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 132/33 కెవి సబ్ స్టేషన్ అశ్వారావుపేటలో ఎమెర్జన్సీ మరమ్మ త్తులు ఉన్నందున అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని అశ్వారావుపేట 33కెవి, దమ్మపేట 33కెవి, వినాయకపురం 33కెవి, నారంవారిగూడెం 33కెవి అదే విధంగా 33/11కెవి అశ్వారావుపేట, నారంవారిగూడెం, గంగా రం, వినాయకపురం , నారాయణపురం సబ్ స్టేషన్‌ల పరిధిలో అంత రాయం ఉంటుందని అన్నారు. ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున రెండు మండలాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎడిఇ కోరారు.

## డ్రంక్ అండ్ ఎండ్ డ్రైవ్‌లో 20 మందికి జరీమానా

<u>*దమ్మపేట, నవంబర్ 6 ప్రభాతవార్త:*</u>
మండల కేంద్రం దమ్మపేట జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌లో న్యాయమూర్తి 20 మందికి జరీమానా విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు. పోలీస్‌లు నిర్వహించిన డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 20 మందిని కోర్టులో హాజరుపర్చగా జడ్జి భవాని ఒక్కొక్కరికి రూ.1000ల జరీమానా, ఇద్దరి వ్యక్తులకు 3 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ క్రమంలో ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వైరా టౌన్ 6 (ప్రభాత వార్త)

మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని వైరా ఎస్సై రామారావు పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కేజీ సిరిపురంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన సురక్షిత గ్రామ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తుదని తెలిపారు.బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వినియోగించాలని హేతువు పలికారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్



తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు. అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు. అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం, బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 18004198588 లేదా1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు. స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు. బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు జాతీయస్థాయి ఒలంపిక్స్ క్రీడల్లో రాణించాలి

వైరా టౌన్ నవంబర్ 6 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల 11వ జోనల్ స్థాయి క్రీడలను సోషల్ వెల్ఫేర్ గురుకుల రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ శారద క్రీడల పతాకాన్ని ఎగరవేసి విద్యార్థులచే గౌరవ వందనాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని కోరారు



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్




విద్యారాణి జిల్లా కన్వీనర్ కే రాజ్యలక్ష్మి శ్రీ ప్రిన్సిపల్ సమత,గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ల నుంచి 1200 మంది గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీఐ వద్ద పత్తి విక్రయానికి రైతుల అవస్థలు

కారేపల్లి నవంబర్ 6 ప్రభాతవార్త

సీసీఐ కొనుగోలు కేంద్రాలుతెరుచుకున్నా...పత్తి రైతులకు తేమ కష్టాలు తప్పడం లేదు. తేమ శాతం పేరుతో కొర్రీలు ఎదురవుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రస్తుత తుపాను ప్రభావంతో తేమ తగ్గే పరిస్థితులు లేకపోగా.. 12 శాతం లోపు తేమ నిబంధనను మార్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కారేపల్లి జిన్నింగ్ మిల్లు యందు ఏర్పాటుచేసిన సిసిఐ కొనుగోలు కేంద్రానికి గురువారం పలువురు రైతులు 15 ట్రాలీలను పత్తి విక్రయించేందుకు వచ్చారు. అయితే 20 శాతం పైగా తేమ ఉందని సాకుతూ రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేసేందుకు నిరాకరించారు. దీంతో విధి లేని స్థితిలో రైతులు ఇంటికి తిరిగి తీసుకెళ్లారు.12 శాతం లోపు ఉంటేనే కొనుగోలు చేస్తామని తెలపడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో రైతులు మిర్చి సాగు తగ్గించి 13 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు అయితే జూలై, ఆగస్టు, సెప్టెంబర్ అక్టోబర్ నెలలో సాధారణానికి మించి వర్షాలు కురవడంతో చేలల్లో నీరు నిలిచి పత్తి మొక్కలు ఎదగలేదు. ఫలితంగా దిగుబడి ఎకరాకు 46 క్వింటాళ్లే వస్తోంది. ఇప్పుడు మొంథా తుపాను కారణంగా పత్తి దెబ్బతింటుండగా.. రైతులు చేలలోనే





ఉంచుతున్నారు.12 శాతంలోపు తేమ ఉంటేనే.. కొనుగోలు చేయాలనిసీసీఐ విధించిన తేమ శాతం నిబంధన రైతులకు ఇబ్బందిగా మారింది. ఈ ఏడాది వరుసగా కురిసిన వర్షాలు, ప్రస్తుత మొంథా తుపానుతో ప్రభావంతో తేమ శాతం అధికం కావడంతో పాటు మంచు కురుస్తుండడంతో అధిక తేమ శాతం నమోదు అవుతుంది.సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన చెందిన వెంకటేశ్వర్లు తనకున్న ఆరెకరాల్లో పత్తి సాగు చేశాడు. కొద్ది రోజులుగా పత్తి తీస్తున్నా, వర్షాలతో తేమ ఎక్కువగా ఉండడంతో ఆరబెట్టాడు. ఇప్పుడు తుపాన్ ప్రభావంతో తేమ తగ్గే పరిస్థితి లేక.. మద్దతు ధర కష్టమేనని వాపోతున్నాడు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సివిల్ సప్లై అధికారి

వైరా రూరల్ నవంబర్ 6 (ప్రభాతవార్త)



పూసలపాడు సొసైటీ పరిధిలోని పిపిసి పూసలపాడు మరియు పిపిసి నారపనేనిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సివిల్ డీఎస్ఓ చందన్ కుమార్ మరియు ఆర్ ఐ గురువారం పరిశీలించారు. తేమశా తం రాగానే మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేశామని మరియు మిల్లులు కూడా ట్యాగ్ చేయడం పూర్తయిందని తెలిపారు .అలాగే ధాన్యం తేమశాతం ను కొత్తగ ఏఎంసీ ద్వారా ఇచ్చిన మీటర్ల ను పరిశీలించారు పాత మీటర్ల కి కొత్త మీటర్ల కి తేమ శాతం తేడా అధికంగా ఉండటం గుర్తించారు. వెంటనే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే జాయింట్ కలెక్టర్ మీటర్లని ఇచ్చి కొత్తవి తీసుకోమని తెలియచేశారు. అట్టి మీటర్ల పై డిఫెక్ట్ అని రాసి మీటర్ల ను ఎవరికి ఇవ్వొద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే దాచపురం చెక్ పోస్ట్ నీ కూడా తనిఖీ చేయటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు , సంఘ కార్యదర్శి బి. చిన్న కృష్ణయ్య మరియు సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## నకిలీ ఆఫర్లను నమ్మొద్దు

కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:

పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.శ్రీకాంత్ కోరారు.ముఖ్యంగా ఖిఉచితంఖి లేదా ఖిఉత్తమ ఆఫర్లుఖి వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలని పోలీసు ల ఆధ్వర్యంలో పోలీసులు, పొన్నెకల్ హై స్కూల్ విద్యార్థులకు గురువారం సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సైబర్ నేరగాళ్లు ప్రతి రోజూ కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నా రని పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్ర మత్తత చాలా అవసరమని అన్నారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలు చుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మ వద్దని, ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశమే ఉంటుందన్నారు."మేము సీబీఐ లేదా పోలీసు లము మాట్లాడుతున్నాం" అని చెప్పే కాల్స్ పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, పోలీసుల డీపీ పెట్టుకుని వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అ వగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఆరోగ్య శిబిరం.

ఏన్కూరు,నవంబర్ 06, (ప్రభాతవార్త)



:భారతీయ గిరిజన తెగల స్వాతంత్య్ర సమరయోధుడు..ఆదివాసి ముద్దుబిడ్డ..గిరి జన హక్కుల కోసం పోరాడిన తొలి ఆదివాసి వీరుడు.. భారత స్వాతంత్రోద్యమ చరి త్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయిన వ్యక్తి..జానపద నాయకుడు భగవాన్ బి ర్సా ముండా 151వ జయంతి వేడుకలను పురస్కరించుకుని..కేంద్రం ప్రభుత్వం ని ర్వహించే జన్ జాతీయ గౌరవ దివాస్ వేడుకల్లో భాగంగా..మండల కేంద్రమైన ఏ న్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు ఆదేశాల మేరకు..మండల పరిధిలోని నాచారం గ్రామంలోని గ్రామపంచాయతీ కా ర్యాలయం నందు వైద్య ఆరోగ్యశాఖ ఖమ్మం జిల్లా ఆది కర్మయోగి సేవ కేంద్రం ఆధ్వ ర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామస్తులకు ఉచితంగా వైద్యం పరీక్ష లు నిర్వహించి అ వసరమైన మందులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో పంచాయ తీ సెక్రెటరీ ఉషారా ణి,ఎంఎల్ హెచ్ పి చిన్న,హెల్త్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్,ఏఎన్ ఎం నిర్మల,ఆశా వర్క ర్లు లక్ష్మీ శ్రీ,ఐకెపి వివోఏ వక్కంతుల లక్ష్మీ శ్రీ,ధరావత్ నీలావతి,నరసింహారావు, సిబ్బంది రవి,అంగన్వాడీ టీచర్లు మాధవి,ఉదయలక్ష్మీ శ్రీ, పాల్గొ న్నారు.



## ప్రజా ఉద్యమాలకు తోడ్పాటునందించిన రాములు

కారేపల్లి నవంబర్ 6 ప్రభాతవార్త

ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించడంతో పాటు చీమలపాడు ప్రాంతంలో జరిగిన పోడు కూలి మహిళ పోరాటాలకు తన జీవితాంతం తోడ్పాటు అందించిన ఉద్యమ కారిణి చెవుల రాములమ్మని మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ కొనియాడారు. మండల పరిధిలోని బుధవారం చీమలపాడు లో సిపిఎం నాయకులు చెవుల రాములమ్మ సంస్మరణ సభ నిర్వహించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య నిర్వహించే పోరాటాలలో ప్రముఖ పాత్ర పోషించిన ఘనత ఎర్రజెం డా ఉద్యమాలకు చేయూతనిచ్చిన చెవుల రాములమ్మ జీవితం ధన్యమని పేర్కొన్నారు. జీవితాంతం ఉద్యమకారిణిగా జీవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన ఉమావతి,షేర్ లలితమ్మ, కొండబోయిన నాగేశ్వరరావు కే నరేంద్ర, వజ్రామరావు, యన మనగండ్ల రవిబాబు వల్లబోయిన కొండలరావు అజ్మీర శోభన్ బాబు రావబంటి పుల్లయ్య, ఎరుపోతు భద్రయ్య, మన్యం బ్రహ్మ య్య, షేర్ వెంకటేశ్వర్లు, ఎస్ కే సైదులు, కొండం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు


## నవీన్ యాదవ్ ను రౌడీ అంటే సహించం

హెచ్చరికామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ నియోజకవర్గం చరిత్రలో రికార్డు స్థాయిలో గెలవబోయే నవీన్ యాదవ్ ను చేతగాని దద్దమ్మ లా బీసీ బిడ్డను రౌడీ అనడం సహించబోమని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధుల సమావేశం జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ముక్తకంఠంతో ప్రకటించారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయ కులు మేకల మల్లిబాబు యాదవ్,టిపి సిసి కార్యదర్శి పుచ్చకాయల వీరభద్రం యాదవ్ లు సమావేశమును ఉద్దేశించి మాట్లాడుతూ నవీన్ యాదవ్ నవ యు వ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం,వారి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ గత 40 సంవత్సరా లు నుండి తనను నమ్ముకున్న ప్రతి ఒక్క రికి,ఎలాంటి ఆపద వచ్చినా నియోజకవ ర్గ స్థాయిలో నేనున్నానంటూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న వ్యక్తులు రేపటి ఎన్నికల లో గెలిస్తే మాకు ఉనికి కూడా ఉండదనే భయంతో ప్రతిపక్షాల నాయకులు,ము ఖ్యంగా బిఆర్ఎస్ నేతలు అగ్రకుల అహంకారంతో నవీన్ యాదవ్ ను రౌడీగా ముద్ర వేసి దుష్ప్రచారం చేస్తున్నారని,ఈ విషయాన్ని ఖండిస్తూ ప్రతిపక్షాలు క్షమా పణ చెప్పాల్సిన అవసరం ఉందని డి మాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50 లక్షల యాదవ జనాభా ఉన్నప్పటికీ ప్రస్తుతం అసెంబ్లీలో ఒక్క యాదవ

## భగవాన్ బిర్సా ముండా జయంతి ఘనంగా నిర్వహించాలి

**- కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ మహేష్ ఠాకూర్**



**భద్రాచలం ప్రభాతవార్త:** గిరిజనుల హక్కుల కోసం పోరాటం జరిపిన భగవాన్ బిర్సా ముండా భారత స్వతంత్ర పోరాటంలో అత్యంత ప్రాముఖ్యమైన గిరిజన నాయకుడని,నవంబర్ 15న "జనజాతి గౌరవ దివస్" చాలా ఘనంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ మహేష్ ఠాకూర్ అన్నారు. గురువారం నాడు బిర్సా ముండ జయంతి ఉత్సవాల నిర్వహణపై న్యూఢిల్లీ శాస్త్రి భవన్ నుండి దేశంలోని అన్ని రాష్ట్రాల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఐటీడీఏ భద్రాచలం నుండి ఐటీడీఏ పిఓ రాహుల్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రెటరీ మహేష్ ఠాగూర్ మాట్లాడుతూ బిర్సా ఇన్స్టిట్యూట్, బిర్సా జూ, బిర్సా ముండా ఎయిర్‌పోర్ట్ వంటి అనేక సంస్థలు ఉన్నాయని,భగవాన్ బిర్సా ముండా, గిరిజనుల గర్వకారణం, భారతదేశ మట్టిలో నాటిన స్వాతంత్ర్య జ్యోతి అని,అన్ని విద్యాసంస్థల్లో బిర్సా ముండా వేడుకలు నవంబర్ 1 నుండి నవంబర్ 15 వరకు నిర్వహించవలసి ఉంటుందని,ఈ కాలంలో యోగ, క్రీడలు, ప్రార్థన, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీ, వ్యాసరచన పోటీ వంటి కార్యక్రమాలను ప్రతిరోజూ ఒక్కటి చొప్పున నిర్వహించాలని,ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల ఫోటోలు తీసి గ్రూప్‌లో పెట్టాలని, ఆ ఫోటోలను కమిషనర్ బిర్సా ముండా ఆదిప్రసారన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడతాయని అన్నారు.ప్రతి సంస్థ ఒక ఫ్లెక్సీ బ్యానర్ తయారు చేసి, దాని ఫోటోను కూడా గ్రూప్‌లో పోస్ట్ చేయాలన్నారు, జయంతి వేడుకల సందర్భంగా క్రింది కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు,గిరిజన మహోత్సవంనృత్య పోటీ,వ్యాసరచన పోటీ,స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి,ఆరోగ్య శిబిరంక్విజ్ పోటీ,వృక్షారోపణ కార్యక్రమం,గాన పోటీప్రతి సంస్థ ప్రతిరోజు ఒక కార్యక్రమానికి సంబంధించిన ఫోటోను పంపవలెనని,ఇవి, కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్ దిగిజూ కార్యాలయం నుండి వచ్చిన సూచనలు. వీటిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

## తుఫాను వలన నష్టపోయిన పంటలకు మద్దతు ధర ఇవ్వాలి

**ఇల్లందు అర్బన్, నవంబర్ 6, ప్రభాతవార్త:**



ఇల్లందు మండలంలో తుఫాను వలన పంటలు నష్ట పోయిన రైతంగాన్ని ఆదుకోవాలని, అన్ని రకాల పంటలను మద్దత్తు ధరతో కొనుగోలు చేయాలనీ, ముకుందాపురం, కొమరారం,బోడులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, తడిచిన ధాన్యం, మొక్కజొన్న పంటలను ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతుకులి సంఘం ఆధ్వర్యంలో ఇల్లందు మార్కెట్ యార్డ్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు.అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాంబాబుకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(యంయల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే దశలో తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన చెందారు. లక్షల రూపాయల అప్పులు చేసి పెట్టుబడులతో పండించిన పంటలు వర్షాలవల్ల తడిసి దెబ్బతిన్నాయని తెలిపారు.నష్టపోయిన పంటలను ప్రభుత్వం సర్వే చేసి రైతులను ఆదుకోవాలని, తడిచిన దాన్యం, మొక్కజొన్న పంటలను షరతులు లేకుండా కొనుగోలు చేయాలనీ, కొమరారం, ముకుందాపురం,బో డులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ,మధ్య దళారీల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కరించలేక పోతే ప్రజా ఉద్యమాలకి గురికాక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొడుగు నర్సింహారావు,ఎట్టి నర్సింహారావు, మోకాళ్ళ కృష్ణ, మూడు మాలు, వాంకుడోత్ సరోజన,కల్తీ సీతారాములు,కల్తీ కోటమ్మ,మోతిలాల్, ధరావతు లక్ష్మ,మంగ్య, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యం అరికట్టాలి...

**- ప్రభుత్వం నుండి రూ.48 వేల కోట్లు వసూలు చేయాలి**

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 06:**



క్రమశిక్షణ పేరుతో కార్మికులను శిక్షి ంచ రాదని, క్రమశిక్షణ చర్యలు అధికారుల నుండి కింద కార్మికుల వరకు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. ఆయన గురువారం పీకే ఓసీ 2, వివిధ డిపార్ట్మెంట్ ల లో ఫిట్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో అనారోగ్యంతో ఉన్న కార్మికులు 16 లేదా 20 మస్టర్లు చేయాలని, సంవత్సరం మొత్తం 100 నుండి 150 మస్టర్లు కలిగి ఉండాలని నిబంధన సరైంది కాదన్నారు. సింగరేణిలో క్రమశిక్షణ కొరకు చర్యలు తీసుకుంటామని యాజమాన్యం చెప్పడం సరైనది కాదన్నారు. క్రమశిక్షణ రహిత్యానికి కారుకులెవరో తెలుసుకోవాలన్నారు. సింగరేణిలో కార్మిక నాయకులు మరియు తదితరులు డ్యూటీలు చేయకుండా మస్టర్లు వేయించుకొని సంస్థకు నష్టాలు తెస్తున్నారని తెలిపారు. సింగరేణిలో అధికారులు అవినీతికి అడ్డే లేదన్నారు సింగరేణిలో అనేక కుంభకోణాలు జరిగాయని, కుంభకోణాల కారకులైన వారందరినీ సస్పెండ్ చేయాలని తెలిపారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గైర్హాజరు పేరుతో కార్మికులపై స్వారీ చేయరాదన్నారు. 24 గంటలు పని చేయాల్సిన యంత్రాలను ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర గవర్నమెంట్ రూ. 48కోట్ల బకాయిలు చెల్లించాలని, వాటిని వసూలు చేయాలని డిమాండ్ చేశారు. వాటి ద్వారా సంస్థలో కొత్త యంత్రాలను కొనుగోలు చేయొచ్చని ఉత్పత్తి ఉత్పాదకతను పెంచడంలో వేగవంతం జరుగుతుందన్నారు. కారుణ్య నియామకలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మాచారపు లక్ష్మణరావు, వల్లూరు వెంకటరత్నం, వై రామ్మూర్తి, నంద ఈశ్వరరావు, కొడిశాల రాములు, సాయి కృష్ణ,ముత్యాల సుమన్ విల్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**చిట్యాల రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామాన్ని జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం ప్రభుత్వ నిబంధనలు మేరకు నాణ్యతతో నిర్మించాలని పలు సూచనలు చేశారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధాన్యం విక్రయించేందుకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమశాతం, నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, ఏఈవో వీణ కుమారి, బిల్ కలెక్టర్ మేడి సుధాకర్, రైతులు భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, బొడిగె సైదులు తదితరులు పాల్గొన్నారు.




## కొడవటి ప్రేమ్ సాయి కుమార్ దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పసుమర్తి

**కల్లూరు, నవంబర్ 06, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం చెన్నూరు కి చెందిన కాంగ్రెస్ నాయకులు కె.వి.ఆర్ కుమారుడు ఇటీవల అకస్మికంగా మరణించడంతో గురువారం జరిగిన ఆయన దశదిన కర్మకు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు హాజరై ప్రేమ్ సాయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కెవిఆర్ కుటుంబాన్ని ఓ దార్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ,కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, రాష్ట్రో సాంబ ఛానెల్ సీఈఓ సాంబ, ఉబ్బన రాంబాబు,కనకపూడి జయరాజ్, యాసా శ్రీకాంత్, జంగం నర్సి రావు, కొత్తపల్లి వీరేందర్,బైర్ల కాంతారావు, రాజబోయిన శ్రీను, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ

**కల్లూరు, నవంబర్ 06, ప్రభాతవార్త:**



స్ఫూర్తి ఫౌండేషన్ ఎన్నారై కడియాల శిరీష జన్మదినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పేద విద్యార్థులకు రాత పుస్తకాలు, ప్లేట్లు, గ్లాసులు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ పేద విద్యార్థుల కు వారి మధ్య ఈరోజు జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందదాయకమని, ఎంతో మంది పేదలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఎస్ఆర్‌వి ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, వారి ప్రతినిధులైన పరకారామారావు ను అభినందించారు. గురుకుల విశ్రాంత ఉపాధ్యాయులు ఉబ్బన నాగరాజు మాట్లాడుతూ ఎక్కడో అమెరికాలో ఉండి కల్లూరులో పేద విద్యార్థులకు పలు విధాలుగా రాత పుస్తకాలు,ఉన్నత స్థాయి చదువులకు ఆర్థికమైన సహాయం చేస్తూ ఉండటం పట్ల శిరీష, శ్రీవాల్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, రమాదేవి, అనిత, వేణి, కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.

## ఐటీడీఏ పీవీటీజీగా భూక్య గన్య



**భద్రాచలం ప్రభాతవార్త:** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని కొండరెడ్ల విభాగంలో కొండరెడ్ల అధికారిగా (పీవీటీజీ) భూక్య గన్య నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ములకలపల్లి మండలం తాసిల్దారుగా పని చేస్తున్న ఆయనను భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో కొండరెడ్ల విభాగం ఖాళీగా ఉన్న పోస్టులో కొండరెడ్ల గిరిజనుల సంక్షేమ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినందున ఐటీడీఏ కొండ రెడ్ల విభాగం అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని, మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజనుల కుటుంబాలకు నా వంతు సహకారం అందించి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## బచ్చోడు పాఠశాలలో ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు.

### పాఠశాల ప్రధానోపాధ్యాయుల చొరవతో 50 మంది విద్యార్థుల ఆధార్ లో సవరణలు..

*తిరుమలాయపాలెం, నవంబర్ 06(ప్రభాత వార్త)*

ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ లేని విద్యార్థుల కోసం మండల పరిధిలోని బచ్చోడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ,జిల్లా



కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి డీఈవో డా శ్రీజ లు విద్యార్థులకు సాధ్యమైనంత త్వరగా అపార్ ఐడీలు తయారు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఈ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆధార్ అప్డేట్ లేని విద్యార్థుల వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేందుకు, ఉన్నత చదువులకోసం ఈ అప్డేట్ చాలా ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీని కోసం 50 మంది విద్యార్థుల ఆధార్ వేలిముద్రల నవీకరణ, పుట్టిన తేదీ మార్పులు వంటివి సవర్ణ చేశామని ఆయన తెలిపారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని చేపట్టిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణ మోహన్ కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### రాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వెంకటేశ్వర్లు వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త :*

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని రాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుబి.వెంకటేశ్వర్లు



వెల్లడించారు. ఇటీవల కొత్త కొత్తూరు గ్రామం లోని సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ లో జరిగిన నేలకొండపల్లి మండల స్థాయి పాఠశాల కబడ్డీ పోటీలలో రాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కబడ్డీలో ప్రథమ బహుమతిని గెలుచుకున్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వర్లు మెడల్స్ తో పాటు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, సత్యనారాయణ, రాజు, నాగేశ్వరరావు, మాధవిలత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

*నేలకొండపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త:*

అయ్యప్ప స్వామి భక్తుడు మాలధారణ స్వీకరించిన భక్తులకు నిత్య అన్నదానం చేపట్టారు. నేలకొండపల్లి కి చెందిన క్వాలిటీ చికెన్ సెంటర్



యజమాని భూక్యా ఉపేందర్ నాయక్ అనే అయ్యప్ప భక్తుడు. అయ్యప్ప స్వామి పై ఉన్న భక్తి భావం తో మాల వేసుకున్న భక్తులకు 41 రోజుల పాటు నిత్య అన్నదానం చేపట్టారు. ప్రతీ రోజు దాదాపు 300 మంది భక్తులకు నిత్య అన్నదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా అన్నదాత భూక్యా ఉపేందర్ నాయక్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వలన తనకు మంచి జరుగుతుందని చెప్పారు. అందుకే ఉడతా భక్తి సహాయంగా తాను అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. తనకు అన్నదానం చేసేందుకు స్థలం షెల్టర్ గా ఇచ్చిన నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన.

### సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి:ఎస్సై కూచిపూడి జగదీష్.

*తిరుమలాయపాలెం, నవంబర్ 06(ప్రభాత వార్త)*

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు క్రాస్ రోడ్డులో గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ మరియు స్కూల్ విద్యార్థులకు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎస్సై జగదీష్...సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని, సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1090 కు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులకు ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. కనుక ప్రతి ఒక్క విద్యార్థి సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




## రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ చేతి సంచులు పంపిణీ

*నేలకొండపల్లి, నవంబర్ 6 (ప్రభాతవార్త :*

ప్లాస్టిక్ రహిత సమాజంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు ఇందిరమ్మ చేతి సంచులను ప్రభుత్వ చౌక దుకాణాలకు పంపారు. ఈ ఇందిరమ్మ చేతి సంచులను గురువారం కోనాయిగూడెం గ్రామం లోని ప్రభుత్వ చౌకదుకాణం డీలర్ వడ్డే సుబ్బారావు రేషన్ కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ వడ్డే సుబ్బారావు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ లో భాగంగా ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత సంచులను అందిస్తున్నట్లు చెప్పారు. చేతి సంచులను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వాడకంను పూర్తిగా తగ్గించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోనాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్, గ్రామ దీపిక కొమ్మినేని పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.






## భాగ్యలక్ష్మి సీసీఐ కొనుగోలు కేంద్రంలో దళారుల రాజ్యం...?

### రైతు నేరుగా సిసి కొనుగోలు కేంద్రానికి వెళితే ఎన్నో ఇబ్బందులు

### తేమ శాతం పేరుతో రైతుల ను మోసం

*తిరుమలాయపాలెం, నవంబర్ 06(ప్రభాత వార్త)*

పత్తి రైతులు ఆరుగాలం కాయకష్టం చేసి పండించిన పత్తి పంటను అమ్మేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ప్రకటించి మేలు రకం పత్తికి రూ.8100) ధరను ప్రకటించి కొనుగోలు చేస్తుంటే, అక్కడ సీసీ కొనుగోలు వారితో ప్రైవేట్ వ్యాపార దళారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారు. రైతు నేరుగా పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్తే తేమ శాతం పేరుతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని, కేశవాపురం గ్రామానికి చెందిన జక్కుల వీరన్న ఆరోపిస్తున్నారు. వీరన్న రైతు సుమారు



15 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేయగా వ్యవసాయ కూలీలతో కేజీలకు పత్తిని తీయించి విక్రయించేందుకు పాతర్లపాడు భాగ్యలక్ష్మి జిన్నింగ్ మిల్ సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లగా తేమశాతం ఎక్కువ ఉందనే సాకుతో ఇబ్బందులు గురి చేస్తున్నారని, అదే పత్తిని ఖమ్మం మార్కెట్ కి తీసుకు వెళ్తే జెండా పాట రూ.7100/ ఉండగా రూ.7/ వేలకు కొనుగోలు చేశారని ప్రతి రైతు వేడుకుంటున్నాడు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రం గ్రామాలలో రైతుల వద్ద కొనుగోలు చేసే వ్యాపారులకే మేలుకే అని ఆయన ఆరోపిస్తున్నారు. రైతులు పండించిన పత్తిని సీసీ వారు కొనుగోలు చేయకుండా గ్రామాలలో కొనుగోలు చేసిన వ్యాపారులతో సీసీఐ వాళ్ళు కుమ్మక్కై వారి తీసుకొచ్చిన పత్తికి ఎలాంటి తేమ శాతం లేదని 17 శాతం వచ్చిన వారి ప్రత్తిని కొనుగోలు చేసి అదే పత్తిని అదే భాగ్యలక్ష్మి సీసీఐ కొనుగోలు కేంద్రంలో అమ్మి రైతులకు సీసీఐ కొనుగోలు కేంద్రం ద్వారా చెల్లించిన డబ్బులను కోతలు పెడుతూ తేమశాతం పెడుతూ కాటా తేడా పెడుతూ రైతులను మోసం చేస్తూ వ్యాపారులు లబ్ధి పొందుతారు. అని తీవ్రంగా ప్రాదేయ పడుతున్నాడు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతు పండించిన పత్తి పంటను కొనుగోలు చేసే విధంగా చూడాలని అధికారులను వేడుకుంటున్నాడడు. ఈ విషయంపై స్థానిక పాలేరు ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహన

*కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవా*

మండలంలోని కల్వల మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పార్ట్ టైం జాబ్ మోసాలు, నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫాం మోసములు ఇతర ఆన్లైన్ లో జరుగు మోసాలు, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కల్పించారు.

# అడవి తల్లి అందం

## ఎంత కమనీయం..!!..



**పాపకొల్లు అటవీ ప్రాంతం మానవాళికి ప్రకృతి వరం .. అక్కడ ఆనందం, ఆహ్లాదం, సౌందర్యం కనులవిందు .. ఒక్కసారి చూస్తే మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తోంది**

జూలూరుపాడు, ప్రభాతవార్త

ఒకప్పుడు జూలూరుపాడు ప్రాంతం అంతా దట్టమైన అటవీ ప్రాంతంగానే ఉండేది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆనాడు ఉన్న చిన్న చిన్న ఊళ్లన్నీ అడవి ప్రాంత సరిహద్దుల్లో ఏర్పడినవే.. మానవ జీవన మనుగడ అటవీ ప్రాంతంతోనే ముడిపడి ఉండేది. ఈ ప్రాంత భూభాగంలో విస్తీర్ణంలో ఎక్కు వగా అడవులే ఉండేవి. కాలక్రమేణా జనాభా పెరుగుదల, మానవ మనుగడ ప్రభావం అటవీ ప్రాంతంపై పడింది. ఏళ్ల గడిచే కొద్దీ అటవీ ప్రాంతం కనుమరుగవుతూ వస్తోంది. అప్పటి అటవీ ప్రాంతం ఎక్కువ భాగం సాగు భూమిగా మారింది..ఇప్పుడు జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలో ఉన్న దట్టమైన పాపకొల్లు అడవులు మాత్రం భావితరాలకు తీపి గుర్తులుగా మిగలనున్నాయి. కానీ పాపకొల్లు అడవి తల్లి అందం కమనీయమనే చెప్పాలి. బేతాళపాడు, పాపకొల్లు ఒకటి, రెండు, రాజారావుపేట బీట్ అటవీ ప్రాంతాలు మొత్తాన్ని కలుపుకొని పాపకొల్లు అడవులుగా పిలుస్తుంటారు. దాదాపు 3000 హెక్టార్ల విస్తీర్ణానికి పైగా ఉన్న ఈ అడవుల్లో నిలువెత్తు గుట్టల సమాహారం, పచ్చదనం, పచ్చికబయళ్లు, జంతుజాలం ప్రకృతి సౌందర్య విశిష్టతను కీర్తిస్తాయి. రాచబండి గుట్ట, ఎర్రబోడు గుట్ట, భీమలపాడు గండి, వలుగురాళ్ల గుట్ట, అడ్డగుట్ట, భీమడి గుట్ట, కోట గుట్ట ఇలా చాలా ఎత్తైన గుట్టలు వరుసగా విస్తరించి ఉంటాయి. ఈ ప్రాంతానికి కాకతీయ రాజుల కాలం నాటి ఘనమైన చరిత్ర కూడా ఉంది. అడవిలోని చెట్టు, మొక్కలు, పువ్వులు, పచ్చికతో నిండిన ప్రదేశం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుం ది. ఈ ప్రాంతంలో ఒకప్పుడు టేకు, నారవిపీ, మారుజాతి విలువైన వృక్ష సంపద విరివిగా ఉండేది. టేకు జాతి కనుమరుగైనా నారవిపి విలువైన వృక్ష సంపద మాత్రం ఇప్పటికీ ఈ ప్రాంతంలో ఉంది. చుట్టూ పచ్చని చెట్లతో కూడిన ఎత్తైన గుట్టల అందాలు మనసును ఆకట్టుకునే విధంగా ఉంటాయి. ఇక్కడి అడవిలో





సూర్యోదయం, సూర్యా స్తమయం, సెలయేళ్ళు, జలపాతాలు, పక్షుల కిలకిలరావాలు వంటి ప్రకృతి దృశ్యాలు చూసే కనులకు విందు చేస్తాయి. పాపకొల్లు అడవి తల్లిని ఒక్కసారి సందర్శిస్తే ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే భావం వ్యక్తమవుతుంది. ఇది మనకు ప్రశాంతతను, ఆనందం అనుభూతినిస్తుంది. అంతేకాదు మళ్లీ మళ్లీ కనులారా చూడాలనిపిస్తోంది. అటవీ సమీప ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు సాగునీటి సౌకర్యం కోసం ఈ ప్రాంతంలో చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ కాల్వ నిర్మాణంతో కొంత అటవీ ప్రాంతాన్ని కోల్పోవలసి వచ్చింది. ఈ నిర్మాణ పనులు గత నాలుగేళ్లుగా అసంపూర్తిగానే ఉన్నాయి. కానీ అటవీ ప్రాంతంలో ప్రాజెక్టుకు సంబంధించిన పెద్ద పెద్ద కాలువల్లో నిండుగా నీళ్ళు నిండి ఉన్నాయి. పచ్చని అడవి తల్లి ఒడిలో నీటితో కళకళలాడుతున్న కాల్వలు కూడా వేకువ జామున, సాయం సంధ్య వేళల్లో కమనీయత అబ్బురపరుస్తోంది. జిల్లా అధికారులు ఈ అటవీ ప్రాంతాన్ని సందర్శిస్తే కచ్చితంగా పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే అవకాశం ఎక్కువగా ఉంది.

## విభాగాల సమన్వయంతో ఖమ్మం పురోగతికి బాటలు

**ఖమ్మం నగరాభివృద్ధికి కొత్త రూపురేఖ తీసుకురావాలి**

**ఇంచార్జ్ కమిషనర్ శ్రీజ దిశానిర్దేశం**

**శుభ్రమైన, సమర్థ నగరమే లక్ష్యం ప్రజాసేవలలో వేగం**

**నగర సేవలలో నూతన ఉత్సాహం అధికారులకు కఠిన ఆదేశాలు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త నవంబర్ 6:



ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఖమ్మం ఇన్ ఛార్జ్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ శ్రీజ నగరంలోని వివిధ మున్సిపల్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, శానిటేషన్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారునగర శుభ్రత, పరిశుభ్రతపై కఠిన ఆదేశాలుకమిషనర్ డాక్టర్ శ్రీజ నగరంలో పరిశుభ్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో శానిటేషన్ పనులు పూర్తి చేసి,ముందు ఆ తర్వాత ఫొటోలతో రిపోర్టులు సమర్పించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రాంగణంలో చెత్త పూర్తిగా తొలగించే చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ విభాగానికి సూచించారు.ట్రేడ్ లైసెన్స్ సర్వే వేగవంతం చేయాలినగరంలోని ప్రతి షాపు ట్రేడ్ లైసెన్స్‌తో అనుసంధానమై ఉండేలా సమగ్ర సర్వే చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. లైసెన్స్ లేని వ్యాపార సంస్థలకు వెంటనే నోటీసులు జారీ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, శానిటేషన్ విభాగాలకు సూచించారు.రోడ్ల విస్తరణ పనులు వేగవంతంనగరాభివృద్ధి క్రమంలో రోడ్ల విస్తరణ పనులు నిర్దేశిత గడువులో పూర్తిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ముఖ్యంగా మయూరి సెంటర్ నుంచి రాపర్తి నగర్ వరకు డివైడర్ పనులు వచ్చే వారంలోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.గృహలక్ష్మి ప్రాజెక్ట్‌లో జియో ట్యాగింగ్ త్వరితగతిగృహలక్ష్మి యోజనలో జియో ట్యాగింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని, ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డేటా సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా టాక్స్ కలెక్షన్‌లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.ఓపెన్ డ్రెన్ సమస్య పరిష్కారానికి దిశానిర్దేశంఫారెస్ట్ ఆఫీసర్ కార్యాలయం వెనుక ఉన్న ఓపెన్ డ్రెన్ సమస్యను పరిశీలించి, సంబంధిత అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మరియు పబ్లిక్ హెల్త్ విభాగాలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ కమిషనర్ ఆదేశించారు. సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రూపొందించాలని సూచించారు.సమన్వయంతో నగర అభివృద్ధి సాధ్యమవుతుందిప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తేనే నగరాభివృద్ధి లక్ష్యాలు సాధ్యమవుతాయని కమిషనర్ శ్రీజ పేర్కొన్నారు. ప్రజా సేవలలో పారదర్శకత, వేగం, నాణ్యత పెంచాలని అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

**13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి**

**భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి**

**రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం**

**అన్ని ఏరియాల జీఎం లతో సమీక్షించిన సీఎండీ**




కొత్తగూడెం, నవంబర్ 6 ప్రభాతవార్త:

ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవంబర్ నెలలో సాధిం చాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణ తో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పని చేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీగా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దుర దృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించ డానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెం చాలని సూచించారు.

కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం. తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి. వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ అండ్ మార్కె టింగ్ టి. శ్రీనివాస్ ఇంకా వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లుప్రత్యక్షంగానూ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# కోతులు బాబోయ్..కోతులు.కోతులు బెడదతో..జనం బెంబేలు.

## జనాల పైకి దాడి.
## .బెంబేలెత్తుతున్న ప్రజలు
## .ఇళ్లల్లోకి చొరబడి వస్తువుల అపహరణ
## .కోతుల నివారణకు చర్యలు శూన్యం.

ఏన్కూరు,నవంబర్ 06, ప్రభాత వార్త :

మండలంలోని పలు గ్రామాలలో కోతులు బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.వానరాలు గుంపులుగా సంచరిస్తూ చిన్నారులు..మొదలు పెద్దలుపై దా డులు చేస్తుండడంతో వారు బెంబేలెత్తిపోతున్నారు.కోతుల దాడులను అరికట్టడం ఖర్చుతో కూడన అంశం కావడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం లేకపోవడంతో ప్ర జలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని గ్రామాలలో కొండ ముచ్చులను తిప్పడము ద్వారా తాత్కాలిక నివారణ చర్యలు..చేపడుతున్న ఆశించిన ఫలితం కానరావ డం లేదు.కోతుల ఆహారానికి అవసరమైన మంకీ ఫుడ్ కోర్టులు లేకపోవడంతో వాటి బెడద ఎక్కువైంది.అటవీ ప్రాంతములో పండ్లు..చెట్లులేక పోవడంతో గ్రామాలు..పట్ట ణాలలోకి గుంపులు గుంపులుగా కోతులు వస్తున్నాయి.ఇళ్లు..దుకాణాలలో చొరబ డి బీభత్సం సృష్టిస్తున్నాయి.ఇంటి పైకప్పు రేకులను పెకిలించడంతోపాటు..పంటల ను నాశనం చేస్తూ రహదారులపై..స్వైర విహారం చేస్తున్నాయి.ప్రధాన రహదారుల పై కోతులు గుంపులు..గుంపులుగా తిరిగుతుండడంతో ప్రయాణికులు భయం ఆం దోళనకు గురవుతున్నారు.ఈ కోతులు రోడ్లను దాటుతున్నప్పుడు వాహనాలకు అ డ్డుపడటం..కొన్నిసార్లు వాహనాలు వాటిని ఢీకొట్టడం లేదా కోతులు వాహనాలను అడ్డుకోవడం జరుగుతుంది.రోడ్లపై ప్రయాణికులు ప్రయాణించడానికి వెనుకాడుతున్నారు.పట్టణాలతోపాటు..పల్లెల్లోనూ కోతుల బెడద నానాటికి పెరిగిపోతుంది.

అడ వులను విడిచి పల్లెల్లోకి అవి ప్రవేశిస్తున్నాయి.పల్లెలను వాటి జీవన ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి.జనాల చేతుల్లో ఏదైనా కనిపిస్తే..వాటిని లాక్కునే సమయ ములో కోతులు తీవ్రంగా గాయపరుస్తున్నాయి.దీంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నా రు.మండలంలో పంట పొలాలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి.కూరగాయల తో టలను నాశనం చేస్తున్నాయి.కోతులపై ప్రజలలో కొంత ఆధ్యాత్మిక భావన ఉండడం తో వాటిని ఏమి చేయలేకపోతున్నారు.కోతులకు సరైన ఆహారం దొరక్క పోవడంతో అలా వ్యవహరిస్తున్నాయని అంతా అభిప్రాయపడుతున్నారు.కోతుల ఆకలి తీరేదేలా..పల్లెలు పట్టణాల్లోని కోతులు అడవుల బాట పట్టేలా మంకీ ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అటవీ శాఖ ఆశించిన స్థాయిలో కాకుండా నామమాత్రంగా చర్యలు చేపట్టి..గాలికి వదిలేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పథకం..గ్రామపంచాయతీ..నిధుల ద్వారా ఏర్పాటైన లక్ష్యం నెరవేర లేదు.సీఎం కేసీఆర్ దిశా నిర్దేశంతో అప్పట్లో కొండలు..లోయల్లో షీడ్ బాల్స్ వేసిన ఆ శించిన ఫలితాలు దక్కలేదనే వాదనలు వినిపిస్తున్నాయి.మంకీ ఫుడ్ కోర్టులను హ రితహారం కార్యక్రమంలో చేర్చితే ప్రభుత్వం ఆశయం నెరవేరుతుందని పలువురు పే ర్కొంటున్నారు. ప్రధాన రహదారిపై నిత్యం వందలాది కోతులు దర్శనమిస్తున్నాయి. దారి వెంట వెళ్తున్న వాహనాలకు అడ్డుగా నిలిచి ఆకలితో అలమటిస్తూ నిరీక్షి స్తున్నా యి.దీంతో కొందరు వానర ప్రేమికులు వారికి తోచిన విధంగా అరటి పండ్లు..బ్రెడ్..టమాటాలు..క్యారెట్..బిస్కెట్లు..దోసకాయలు..పుచ్చకాయలు..పుట్నాలు..ఇతర ఆ హార పదార్థాలు తెచ్చి పెడుతున్నారు.కోతులు సంరక్షణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.దాడులతో జనం బెంబేలు.. మండలంలోని చాలా గ్రామాలలో కోతులు సంచరిస్తూ..ఇళ్లల్లోకి చొరబడి ఆహార ప దార్థములను ఎత్తుకుపోతున్నాయి.వందల సంఖ్యలో గుంపులుగా వస్తూ వస్తుండ డంతో జనాలు భయాందోళనకు గురవుతున్నారు.వ్యవసాయ శాఖ..అటవీశాఖ అ ధికారులు..కోతులు నివారణకు చర్యలు తీసుకోవాల్సి న అవసరము ఎంతైనా ఉం ది. కానీ వాటి నివారణకు అధికారులు..పాలకులు పట్టించుకోవడం లేదు.కోతి జీవి తకాలం 15 ఏళ్లు..ఒక్కో కోతి సగటున ఆరు పిల్లలకు జన్మనిస్తుంది.గడిచిన ఏడాది కాలంలో వీటి సంఖ్య విపరీతంగా పెరిగినట్లు అంచనా..ఇళ్లలోని ఆహార పదార్థాలు.. వంట సరుకులు కాపాడుకునే ప్రయత్నంలో ప్రజలపై అవి మూకుమ్మడిగా దాడికి పా ల్పడుతున్నాయి.

ఏ గ్రామములో చూసినా అన్నిటికంటే కోతులు ఎక్కువగా కనిపిస్తున్నాయి.తలుపులు తెరిచి ఉంటే..ఇళ్లల్లో జొరబడి ఏది ఉంటే అది ఎత్తుకెళుతున్నా యి.అడ్డగించిన వారిని కరుస్తూ భయపెడుతున్నాయి.కోతులతో ఇబ్బందులు పడి ఆదలించబోయినా..పైన బడి కరుస్తూ కరుస్తుండడంతో గాయాలు పాలవుతున్నా రు.వాటిని ఎవరైనా బెదిరిస్తే దాడి చేస్తున్నాయి.శునకాలు సైతం కోతులను భయ ప డిపోతున్నాయి.విద్యుత్ స్తంభాలు..తీగల పైకి కోతులుఎక్కి ఊపడంతో తరచుగా తీగలు ఒకదానికి ఒకటి తగిలి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది.కొ ద్దిపాటి సాగు చేసిన కూరగాయల తోటల చుట్టూ నైలాన్ వలలు ఏర్పాటు చేస్తున్నా మని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..కోతుల బారిన నుంచి ఆరు తడి పంటల రక్షణకు సోలార్ ఫెన్సి ంగ్..మంకీగన్స్ తదితర పరికరాలను రాయితీపై ప్రభుత్వము అందించాలని రైతులు కోరుతున్నారు.అడవులు అంతరిస్తుండటంతో జనావాసాల్లో కి ప్రవేశించిన కోతులు..గ్రామాలు..పట్టణాలతో పాటు పంట పొలాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తూ..విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి.ఇళ్ల పైకప్పుకు వేసిన పైరేకులను



ధ్వంసం చే యడం.పెరటిలోని కూరగాయలు..పండ్లను..దక్కకుండా చేస్తున్నాయి.ఏళ్ల తరబడి పెంచుకున్న మామిడి..వేప..చింత తదితర వృక్షాలను ఆవాసాలుగా కోతులు చేసు కుంటుండటంతో వాటిని ప్రజలు నరికి వేస్తున్నారు.వ్యవసాయ పొలాల వద్ద వరి..పత్తి..పండ్ల తోటలతో పాటు..వివిధ రకాల కూరగాయల పంటలను నాశనం చేస్తూ.. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.ఇళ్లలో ఉండే చిన్నపిల్లలు..మహిళలని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.కొంత మంది డాబాల పై ఉన్న సమయ ములో ఒక్కసారిగా కోతులు రావడంతో భయంతో పరిగెత్తిపోయి కిందపడి గాయా లు పాలవడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయి.

ఒకవైపు ప్రకృతి వైపరీత్యాల కు కుదేలు అవుతున్నా రైతులకు..గ్రామీణ..పట్టణ ప్రాంతాలలోని పేద..మధ్య తరగ తి ప్రజలకు కోతుల బెడద మరో పెద్ద సమస్యగా మారిందని..చెట్లు పెంచుతున్న..ప్రభుత్వం ఆరేళ్లుగా రాష్ట్రంలో హరితహారం కింద మొక్కలు నాటు తుంది.కానీ కోతు లు మాత్రం గ్రామాలను వదిలి..అడవులకు వెళ్లడం లేదు.హరిత హారం పథకములో భాగంగా..అడవుల్లో పండ్ల మొక్కలు అసలు నాటుతున్నారా? లేదా? అనే విషయం ఎవరికీ తెలియదు.ఒకవేళ నాటిన వాటి సంరక్షణకు చర్యలు ఏ మేరకు తీసుకుంటు న్నారో కూడా తెలియదు.అడవుల్లో పండ్ల మొక్కలు తప్పని సరి పెంచాలి.కోతులకు కావలసిన ఆహారానికి సంబంధించిన పండ్ల మొక్కలు నాటాలి.ప్రభుత్వం యుద్ధ ప్రా తిపదికన స్పందించి కోతులను పట్టి అడవుల్లో విడిచి పెట్టాలని ప్రజలు కోరుతున్నా రు.కోతులు వల్ల తీవ్రంగా నష్టపోతున్నాం. నాగేశ్వరరావు.రైతు ఏన్కూరు.కోతులు గుంపులుగా వచ్చి పత్తి..వరి పంటల పై దాడి చేయడంతో తీవ్రంగా నష్టపో తున్నాం.కోతుల భయానికి పంటలు సాగు చేసేందుకు జంకుతున్నాము.కోతులు ప త్తి పంట పై దాడి చేసి కాయలు అన్నింటిని తెంపి..కింద పడేయడంతో చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నాము.కోతులు నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

# మండలంలో ఎరువులు..విత్తనాలు..పురుగు మందుల దుకాణాలు తనిఖీ.

### మొక్కజొన్న సాగు రైతులకు ఎంతో లాభదాయకం.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధలసరి పుల్లయ్య.

ఏన్కూరు, నవంబర్ 06, ప్రభాతవార్త

:మండలంలోని ఎరువులు.. విత్తనాలు.. పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి ధలసరి పుల్లయ్య తనిఖీ చేశారు.బురద రాఘవపురం గ్రామ ములో మొక్కజొన్న విత్తనోత్పత్తి పంట వేసే రైతులకు ఆయన అవగాహన కల్పిం చారు.మొక్కజొన్నలో కాల పరిమితిని బట్టి దీర్ఘకాలిక..మధ్యకాలిక..స్వల్ప కాలిక రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఖరీఫ్..రబీ సీజన్లో ఈ పంటను విజయ వంతంగా పండించవచ్చని..మొక్కజొన్న సాగు కోసం సారవంతమైన..నీరు బాగా ఇంకిపోయే నేలను ఎంచుకోవాలని ఆయన అన్నారు.ఒండ్రు నేలలు..ఎర్ర ఇసుక నేలలు అత్యంత అను వైనవి కాబట్టి రైతులు ఎ ప్పుడు అధిక దిగుబడినిచ్చే రకా లను ఎంచు కొని సరియైన విత్తన మోతాదులో వరుసలో విత్తనాలు నాటుకోవాలని..వరుసల్లో నాటడం వల్ల స్థిరమైన తేమ..పోషకాలు అందజేయడం సులభమవుతుందన్నారు.రైతులు తప్పని సరిగా ఏజెంట్ వద్ద నుండి అగ్రిమెంట్ బాండ్ తీసుకో వాలని నవంబర్ చివరివారం కెల్లా విత్తనం విత్తుకోవాలని ఆయన అన్నారు.మొక్క జొన్న సాగు రైతులకు



ఎంతో లాభదాయమని ఆయన అన్నారు.పత్తి రైతులు తమ పంటను సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద మాత్రమే అమ్ముకోవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని కపాస్ కిసాన్ ఆప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొనిఆరోజు మాత్రమే పత్తిని అమ్ముకోవడానికి సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలని రైతులకు ఆయన సూచించారు. మండలంలోని ఎరువులు..పురుగుమందుల దుకాణాలను ఆ యన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా దుకాణాల్లోని సరుకు నిల్వ..అమ్మకాల రిజిస్టర్లను ఆయన పరిశీలించారు.దుకాణాలలో ఉన్న ఎరువులను తనిఖీ ఆయన చేశారు.ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణ దారులను ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి ధలస రి పుల్లయ్య మాట్లాడుతూ..గ్రామాలలో తిరుగుతూ ఎరువులను..పురుగు మందు లను..విక్రయించ కూడదని అలా ఎవరైనా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. మారుమూల గ్రామాలలో ఎవరైనా రైతులకు ఎరువులు.. పురుగు మందులు విక్రయిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు.. పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.రైతులు వ్యవసాయ శాఖచే లైసెన్స్ పొందిన దుకాణంలోనే ఎరువులను కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. రైతులకు ఎరువులు అమ్మ కుండ దుకాణాలలో నిల్వ ఉంచి కృత్రిమ కొరత సృష్టించిన లేదా అధిక ధరలకు విక్రయించిన సంబంధిత వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఫెర్టిలైజర్ వ్యాపారులు ఎరు వుల కృత్రిమ కొరత సృష్టించరాదని..ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరు వులు విక్రయించాలన్నారు.స్టాక్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని..స్టాక్ రిజిస్టర్ ప్రకారమే దుకాణాలలో ఎరువులు ఉండాలన్నారు. స్టాక్ వివరాలను రైతులకి అర్థమయ్యే రీతిలో నోటీస్ బోర్డు పై ప్రదర్శించాలన్నారు.ప్రభుత్వం నిబంధనలు అతిక్ర మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు,వ్యవసాయ విస్తరణ అధికారులు ల హరి,బాలకృష్ణ,రైతులు పాల్గొన్నారు.

### జిపి కార్యాలయాన్ని తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ



కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డి ఎల్ పి ఓ రాంబాబు గురువారం ఆకస్మికంగా తని ఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు.పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ కు రికార్డుల నిర్వహణపై పలు సూచనలు చేశారు.అనంతరం కొమ్మినేప ల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పారిశుద్ధం, మోలిక సదుపాయాలను అడిగి తెలుసు కున్నారు.గ్రామంలో నిర్వహిస్తున్న పారిశు ద్ధ్య పనుల వివరాలను అడిగి తెలుసు కున్నారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షి ం చాలని,ప్రతిరోజు చెత్త సేకరణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. రవీందర్.పంచాయతీ కార్యదర్శి జి.శంక ర్,పంచాయతీ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

### నూతన వరుడుని ఆశీర్వదించి న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి సోదరుడి కుమారుడు గింజల వంశీ రెడ్డి వివాహ వేడుకకు కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్ గౌడ్ గురువా రం హాజరై నూతన వరుడుని ఆశీర్వదించారు.ఈ వేడుకలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మాజీ ఎంపీపీ మాలోతు సరిరాం నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు ముక్తి సాంబశివ రావు,నల్లమోతు వెంకట నరసయ్య,నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు, మల్లెల వసంతరావు,వల్లభనేని అశోక్,డి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలానికి బీటీ రోడ్లు మంజూరు నిధులు విడుదల

**ఫలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి**

**హర్షం వ్యక్తం చేసిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు**

**కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామేపల్లి మండలానికి బీటీ రోడ్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులను గురువారం జారీ చేసింది.ఎస్ టి ఎస్డిఎఫ్ 202425 కింపంచాయతీరాజ్ శాఖ బీటీ రోడ్లను మం జూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. అందుకు సంబంధించిన నిధులను కూ డా విడుదల చేసింది.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక కృషితో ప్రభుత్వం బీటీ రోడ్లను మంజూరు చేసింది.తాళ్ల గూడెం బీటీ రోడ్డు నుండి టేకుల తండా, పింజరమడుగు,పాత లింగాల మీదుగా పాత లింగాల రైస్ మిల్లు వరకు 8.50 కి.మీ పొడవునా బీటీ రోడ్డు నిర్మించేందు కు 4.20 కోట్లను విడుదల చేసింది.అదే విధంగా ఊటుకూరు ముత్యాలమ్మ గుడి వద్దనుండి స్మశాన వాటిక వరకు 2 కి.మీ పొడవున బీటీ రోడ్డు నిర్మించేందుకు కోటి 80 లక్షల ను మంజూరు చేసింది.దీంతో ఆయా రోడ్ల నిర్మాణ పనులు అనతి కాలంలోనే ప్రారంభం కానున్నాయి.ఆయా రోడ్ల మంజూరు కొరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య విశేష కృషి చేశారు.ప్రభు త్వం రోడ్లను మంజూరు చేసి నిధులను విడుదల చేయడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి ఫలించింది.దీంతో ప్రజలు, ప్రయాణికులు, రైతులు, విద్యార్థులు, వ్యాపా రులు,వాహనదారులు సుదీర్ఘకాలంగా పడుతున్న బాధలు తొలగిపోనున్నాయి. ఆయా రోడ్ల మంజూరుకు కృషి చేసి సా ధించినందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాం బాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,మాజీ సర్పంచులు లకావత్ సునీత, కిన్నెర నాగయ్య,గుగులోత్ దేవి, సపావట్ శంకర్,ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, ప్రయాణికులు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు.

# క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే జోనల్ మీట్ లు

**నడిగూడెం, నవంబర్ 6, ప్రభాత వార్త:**

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు స్థాపించి నాలుగు దశాబ్దాలు గడిచిందని ఎంతోమంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకుంటూ ఒకవైపు విద్యలో మరోవైపు క్రీడారంగంలో రాణిస్తూ విజయాలను సొంతం





చేసుకుంటున్నారని అన్ని సొసైటీల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ భూక్య సక్రు నాయక్ అన్నారు. గురువారం నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గురుకులాల్లో చదువుకునే అవకాశం కలగడం ఎంతో అదృష్టం అన్నారు. ప్రతి సంవత్సరం ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వము 1,50,000 రూపాయల వరకు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థుల ఉన్నతికి తోడ్పడుతున్నట్లు పేర్కొన్నారు. గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. అగసారనందిని క్రీడల్లో ఏ స్థాయికి ఎదిగారు అనే విషయాన్ని గుర్తు చేస్తూ నదరు క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనపరిచేందుకు గాను గురుకుల పాఠశాలల్లో జోనల్ స్థాయి మీట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఛాంపియన్ షిప్ సాధిస్తున్నది సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు అని అన్నారు. క్రీడా స్ఫూర్తి అవసరం అన్నారు. ఆత్మవిశ్వాసము, క్రీడా స్ఫూర్తి క్రీడాకారులను ఉన్నత స్థాయికి ఎదిగేలా చేస్తుందన్నారు. విద్యార్థుల లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు క్రమశిక్షణతో చదువుకోవాలని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు తమలో ఉన్న ప్రతిభను చాటుకునేందుకు క్రీడల్లో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గెలుపు ఓటములను పక్కకు పెట్టి పాల్గొనడం ప్రధానమని భావించాలన్నారు. రాష్ట్రంలో 268 గురుకుల పాఠశాలలో ఉండగా అందులో 28 పాఠశాలల్లో స్పోర్ట్స్ అకాడమీలు ఉన్నాయన్నారు. 30చోట్ల మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జోనల్ మీట్ సందర్భంగా 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొని ఎంతో చక్కగా మార్చ్ ఫాస్ట్ నిర్వహించారన్నారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు కూడా ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. మంచి ప్రణాళికతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. బలమైన లక్ష్యం ఎదిగేందుకు తోడ్పడుతుందన్నారు. గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి కృష్ణ ఆదిత్య విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. వారిని ప్రోత్సహిస్తూ చదువులో ప్రతిభ కనబరిచేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. క్రీడా స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమం ప్రారంభించడానికి ముందు సక్రు నాయక్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గురుకుల విద్యాలయాల సంస్థ ఫౌండర్ ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా, స్పోర్ట్స్ జెండా, సొసైటీ జెండాలను ఆవిష్కరించారు. క్రీడలను ప్రారంభించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలోని నడిగూడెం, మఠంపల్లి, నకిరేకల్, డిండి, నిడమనూరు, కొండమల్లేపల్లి, జీవి గూడెం, కట్టంగూర్, సూర్యాపేట పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సిహెచ్ పద్మ, నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలపాటి వాణి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ ఉపేందర్ రావు, ఎస్సై అజయ్ కుమార్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ నాయక్, ఆయా పాఠశాలల ప్రధాన ఆచార్యులు విద్యాసాగర్, అరుణ, సుష్మ, శ్రీరామ్, కృష్ణా నాయక్, వరలక్ష్మి, డి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించి విద్యార్థులకు తోడ్పాటు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. గురువారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని నిరసన తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్లు దాదాపు 5 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికల్లో (మానిఫెస్టో) స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, ఈ స్కాలర్షిప్లు విడుదల చేయడంలో పూర్తి అశ్రద్ధ చూపుతుందన్నారు. ఈ ఆలస్యం వల్ల విద్యార్థులు భారీ మొత్తాల్లో ఫీజు రుణాల్లో చిక్కుకుని, చదువు ఆపివేసే పరిస్థితికి దిగబడ్డారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీలను మోసం చేయడమే కాక, విద్యార్థుల భవిష్యత్తును బెదిరించే చర్య అని అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ పై అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయడం లేదని అన్నారు. విద్యార్థుల పైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు అదే విధంగా ఒక వైపు ప్రైవేట్ కాలేజీ లు స్కాలర్షిప్ల కోసం బంద్ నిర్వాహిస్తుంటే మరోపక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం



కళాశాలలపై విజిలెన్స్ దాడులు నిర్వాహిస్తు ప్రైవేట్ కళాశాల యజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయి స్తు వేదిస్తున్నా పరిస్తితి ఉంది . విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం డబ్బులు కడితేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలాను అడ్డుకుంటామని అన్నారు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**ఏన్కూరు,నవంబర్ 06, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన ఏనుకూరులో తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..రెసిడెన్షియ ల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏన్కూరు పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ఐ సం ధ్య అవగాహన కల్పించారు. ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ..సైబర్ నే రం జరిగిన గంటలోపు1930 అనే టోల్ ఫ్రీ నంబర్కు డయల్ చేసి ఫిర్యాదు చేయా లని..నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్..సందేశాలకు మీ బ్యాంకు వివరాలు..వ్యక్తిగత వివరాలు తెలియజేే యవద్దని ఆమె కోరారు.ఫోన్లో ఓటీపీ..అ లాగే ఓఎల్ఎక్స్..పేటీఎం..ఫోన్ పే..గూగుల్ పే..ఈకేవైసీ అప్డేట్ వివరాలు ఎవరై నా అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వాటి గురించి చెప్పకూడదని ఆ అన్నారు.అను మానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని..బలమైన పాస్ వర్డ్లను తరచుగా మార్చా లన్నారు.పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని..సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు.వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు సైబర్ నేరాలకు పా ల్పడుతున్నట్లు ఆమె అన్నారు.వాటి కట్టడికి అప్రమత్తత ఒకటే మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లి వైద్యశాలలో దంత పరీక్షలు

**కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం దంత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ నెల్లూరి చందన గురువారం తెలిపారు. భగవాన్ బిర్సా ముండా జన్మదినం సందర్భంగా దంత వైద్య నిపుణులు దంత పరీక్షలు నిర్వహిస్తారని తెలి పారు.ఈ సదవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన తహసిల్దార్

**కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పాత లింగా గ్రామంలో కేజీబీవీని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ గురువారం ఆకస్మికంగా సంద ర్శించారు.ఈ సందర్భంగా ఆయన విద్యా ర్థినులతో కలిసి భోజనం చేసి మెనూ అ మలు తీరును పరిశీలించారు. రికార్డులు,రిజిస్టర్లను,స్టోర్ రూంలోని బియ్యం నిల్వలను, విద్యాలయం ఆవర ణలో పరిశుభ్రతను పర్యవేక్షించారు.సిబ్బందికి పలు సలహాలు,సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వాతి,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నా రు.

## వ్యక్తికి జీవిత ఖైదు

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 6 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. మణుగూరు మండలం పి.వి. కాలనీకి చెందిన సూరపాక శివకృష్ణ తన ఫిర్యాదులో 2021 ఫిబ్రవరి 6 న తన తండ్రి సూరపాక రామనాథం ను (60)అదే కాలనీకి చెందిన చెవుల సురేష్ , తన వద్ద నిన్న కొన్న మద్యం ఉంది వెళ్లి తాగుదామని సూర్యపాక రామనాథం పల్సర్ బండి మీద రేగులచెరువు వద్దకు తీసుకెళ్లి ఇద్దరూ మద్యం సేవించి న తర్వాత సూరపాక రామనాథమును కర్రతో కొట్టి చంపి, రామనాథం వద్ద ఉన్న 4000 రూపాయల నగదును అతని పల్సర్ బైక్ ను దొంగిలించి తీసుకెళ్లాడని విషయం తెలవగానే తన కుమారుడైన శివకృష్ణ అప్పటి మణుగూరు ఇన్స్పెక్టర్ ఆర్. భాను ప్రకాష్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం చెవుల సురేష్ పై కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు .కోర్టులో 11 మంది సాక్షులను విచారించిన అనంతరము చెవుల సురేష్ పై నేరం రుజువు కాగా, జీవిత ఖైదు, రూ.1500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించగా , కోర్టు నోడల్ ఆఫీసర్ (ఎస్.ఐ) డి.రాఘవయ్య , కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ . వీర బాబు ,(కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి . సి.ఎం .అశోక్ లు సహకరించారు.